

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

గురువారం 05-03-2026 పేజీలు : 18


## సముద్ర గర్భంలో డిఆర్‌డివో ఘనత..!

2 లో





- అండర్ వాటర్ డొమైన్ అవేర్‌నెస్(యూడీఏ) దిశగా ఇండియన్ నేవీ అడుగులు
- నీటి అంతర్భాగంలో శత్రు సబ్‌మెరైన్‌లు పసిగట్టేందుకు ప్రయత్నాలు
- నిఘాతో పాటు కదన రంగంలోనూ ఉపయోగపడేలా నిర్మాణాలు

## జగన్ రాకతో క్యాడర్ లో కోలాహలం..

2వ పేజీలో



- ఉమ్మడి విశాఖ జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి పర్యటన
- విశాఖ వైసిపి మాజీ ఎమ్మెల్యే ఇంటికి జగన్
- అరకు ఎమ్మెల్యే కుమారుడి రిసెప్షన్ కి హాజరు





## నేడు మంత్రి నారా లోకేష్ ..రాక



విశాఖపట్నం, మార్చి 04, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ ఈ నెల 5వ తేదీ గురువారం సాయంత్రం

(తరువాయి 2వ పేజీలో)

## గంజాయి గుట్టు రట్టు...!



2వ పేజీలో

- ఆనందపురం టోల్ ప్లాజా వద్ద గంజాయి గుప్పు బహిర్గతం
- బైక్ ఢీకొనడంతో బయటపడిన 14 కేజీల గంజాయి అక్రమ రవాణా

## సింహగిరిపై పుష్పాల వైభవం...

6 లో



- సీతారాముల దివ్య పుష్పయాగం
- పూల పరిమళాల్లో సింహాచలం
- సీతారాముల సేవలో భక్తజనం
- వేదఘోషల మధ్య నయనానందకరంగా

## వికలాంగులు, సిటిజన్ల సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు



(వార్త 6వ పేజీలో )

# సముద్ర గర్భంలో డి.ఆర్.డి.వో ఘనత..!

## ➪ 15 రోజుల పాటు సముద్ర గర్భంలో పహారా కాసేలా సాంకేతికత

విశాఖపట్నం, మార్చి 04, మేజర్‌న్యూస్: ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ.. భారత నౌకాదళం దేశ రక్షణలో కీలకంగా అడుగులు వేస్తోంది. ఎప్పటికప్పుడు నౌకాదళ సంపత్తి, ఆయుధ సంపత్తి పెంచుకుంటూ అగ్రరాజ్యాల సరసన చేరే దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటికే మానవ రహిత యుద్ధ విమాన ట్రయల్ రన్‌ని డీఆర్‌డీవో విజయవంతంగా పూర్తి చేసింది. మరో అడుగు ముందుకేస్తూ.. సముద్ర గర్భంలోనూ పహారా కాసే మానవ రహిత విమానాల్ని స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేస్తోంది.అండర్ వాటర్ డొమైన్ అవేర్‌నెస్(యూడీఏ)లో భారత నౌకాదళం పూర్తి పట్టుసాధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మానవ రహిత సాంకేతికత, వ్యవస్థల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇండియన్ నేవీ అన్‌మాన్‌డ్ రోడ్ మ్యాప్‌ని సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగా కేవలం గగన తలంలోనే కాకుండా.. నీటి అడుగున కూడా యుద్ధ విమానాలు చక్కర్లు కొట్టేలా సాంకేతికతని అభివృద్ధి చేస్తోంది. డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన మానవ రహిత విమాన ప్రయోగాలు విజయవంతంగా పూర్తి చేసుకుంది. అటానమస్ ఫ్లయింగ్ వింగ్ టెక్నాలజీతో రూపుదిద్దుకున్న ఈ విమానం.. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకొని.. తిరిగి ల్యాండింగ్ పాయింట్‌కు సేఫ్‌గా రావడంతో.. మానవ రహిత విమానాల తయారీలో భారత్ కీలక పురోభివృద్ధి సాధించింది. ఈ నేపథ్యంలోనే.. అన్‌మాన్డ్ పవర్‌ని మరింత పెంపొందించే దిశగా భారత రక్షణ దళం ప్రయోగాత్మకంగా సిద్ధమవుతోంది. కేవలం ఉపరితలంలో మాత్రమే కాకుండా.. నీటి అంతర్భాగంలోనూ దూసుకెళ్లే అండర్‌వాటర్ ఏరియల్ వెహికల్స్‌ని తయారు చేయాలని నిర్ణయించింది. కేవలం నిఘాకు మాత్రమే కాకుండా.. యుద్ధ సమయంలోనూ సత్తా చాటేలా ఈ ఎయిర్‌క్రాఫ్ట్ తయారు చేసేలా డిజైన్ చేస్తున్నారు.

### అమెరికా తర్వాత దేశంగా...

ఇప్పటికే యూఎస్ నేవీ రిమోట్‌తో నడిచే మానవ రహిత అండర్ వాటర్ వెహికల్స్‌ని రూపొందించి.. అగ్రస్థానంలో నిలిచింది. పూర్తి స్క్వాడ్రన్‌ని కూడా సిద్ధం చేసింది. దానికంటే మిన్నగా.. ఈ వాహనాల్ని తయారు చేయనున్నారు. ప్రస్తుతం టార్పెడోల్ని వినియోగిస్తున్న భారత నౌకాదళం దానికి దీటుగా తీర్చిదిద్దుతున్నాయి. ప్రస్తుతం ఉన్న టార్పెడో ట్యూబ్‌లో సముద్ర గర్భంలో 2 రోజుల పాటు, హెవీ వెయిట్ ట్యూబ్‌లో 3 నుంచి 4 రోజుల పాటు మనగలవు. కానీ.. త్వరలో అభివృద్ధి చేయనున్న అధిక సామర్థ్యం కలిగి ఉండే అటానమస్ అన్‌మ్యాన్డ్ వెహికల్స్(ఏయూవీ)లు కనీసం 15 రోజుల పాటు సముద్ర గర్భంలో ఉంటూ.. పహారా కాయగలవు. ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ.. ప్రాథమిక సాంకేతికతతో అదమ్య, అమోఘ్ పేరుతో ఏయూవీలని తయారు చేసి విజయవంతంగా ప్రాథమిక పరీక్షలు నిర్వహించింది. డీఆర్‌డీవో తయారు చేసిన అండర్ వాటర్ లాంచ్డ్ అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికల్(యూఎల్‌యూఏవీ) సాంకేతికతని మరింత ఆధునీకరించి కీలక కార్యకలాపాలకు ఉపయుక్తమయ్యేలా తయారు చేస్తున్నారు. మజ్‌గావ్‌డాక్‌యార్డ్ లిమిటెడ్‌లో దీనికి సంబంధించిన ప్రయోగాలు జరుగుతున్నాయి. తొలి దశలో జలాంతర్గాముల పర్యవేక్షణ కోసం.. తర్వాత.. శత్రు సబ్‌మెరైన్‌ల రాకని పసిగట్టేలా, తుదిదశలో.. సైనిక దాడులకు కూడా ఈ మానవ రహిత సముద్రగర్భ విమానాల పనితీరుని మెరుగు పడేలా తీర్చిదిద్దనున్నట్లు భారత నౌకాదళ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రయోగాలు విజయవంతమైతే.. సముద్ర జలాల్లో అత్యంత శక్తిమంతమైన దేశాల సరసన ఇప్పటికే కీలకంగా వ్యవహరిస్తున్న భారత నౌకాదళం.. మరో మెట్టు పైకెక్కనుందని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# జగన్ రాక తో క్యాడర్ లో కోలాహలం..

**• అరకు ఎమ్మెల్యే కుమారుడి రిసెప్షన్ కి హాజరు • అరకు, విశాఖలో పర్యటించిన జగన్ • ఇటీవల వివాహం జరిగిన వాసుపల్లి కుమారుడు సాకేత్ దంపతులకు ఆశీర్వాదం • పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం • కార్యకర్తలు,నాయకుల్లో మళ్ళీ కొత్త ఉత్సాహం**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

వైయస్సార్సీపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటన ముగిసింది.పర్యటనలో భాగంగా బుధవారం అరకు చేరుకున్నారు అక్కడి నుంచి విశాఖ వచ్చారు. ఈ రెండు ప్రాంతాలలో వైసిపి ముఖ్య నేతల కుమారుల వివాహ శుభకార్యాలకు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు. జగన్ పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, వేలాదిగా కార్యకర్తలు తరలివచ్చారు. తనను అభిమానంతో చూడడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రేమతో అభివాదం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జై జగన్, సీఎం జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగన్ పై ఉన్న తమ అభిమానాన్ని చాటుకున్నారు. భవిష్యత్తు వైసిపిదే, మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం అంటూ ఈ సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి పేర్కొనడం జరిగింది.



బుధవారం ఉదయం గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఎయిర్పోర్టుకు చేరుకున్నారు. అనంతరం, విశాఖ నుంచి హెలికాప్టర్ లో అరకు వ్యాలీ వెళ్లారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన తంగులగూడ గ్రామంలోని రాధాకృష్ణ ఆలయం వద్దకు చేరుకున్నారు. అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం రెండో కుమారుడు రేగం చాణక్య వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మధ్యాహ్నం అరకు నుంచి హెలికాప్టర్ లో తిరిగి విశాఖ ఎయిర్పోర్టుకు చేరుకున్నారు. రోడ్డు మార్గాన మద్దిపాలెం రాణా ప్రతాప్నగర్ కు చేరుకుని అక్కడ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కుటుంబ సభ్యులను కలిశారు. ఇటీవల వివాహం జరిగిన వాసుపల్లి చిన్న కుమారుడు సాకేత్, శ్రావణి లను ఆశీర్వదించారు. అనంతరం ఆయన విశాఖ ఎయిర్పోర్ట్ నుంచి విమానంలో బయలుదేరారు.

### పార్టీ శ్రేణులకు జగన్ దిశానిర్దేశం..

విశాఖ జిల్లా పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో ఆయన మాటా మంతి కలిపారు. ప్రజా సమస్యలపై పార్టీ నేతలు దృష్టి పెట్టాలని జగన్మోహన్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులతో పార్టీ నేతలను, కార్యకర్తలను బెదిరిస్తుందని, ఎవరు అధైర్యం పడవద్దని, వారికి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.ప్రజా సమస్యలపై చేసే పోరాట విషయంలో రాజీ పడవద్దు అని సూచించారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజా ప్రయోజనాలను పక్కన పెడుతూ ముందుకు వెళుతుందని ఆయన ధ్వజమెత్తారు. భవిష్యత్తు వైసీపీదేనని పేర్కొన్నారు. మళ్లీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని తెలియజేశారు. పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి, ప్రజల తరపున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కన్నబాబు, అనకాపల్లి మాజీ ఎంపీ సత్యవతి, మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, ఎమ్మెల్సీ కోలా గురువులు , మాజీ ఎమ్మెల్యేలు ధర్మాన ప్రసాదరెడ్డి, గొల్ల బాబురావు, తైనాల విజయ కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, వైయస్సార్సీపీ నేతలు పేడాడ రమణకుమారి, అల్లా కృష్ణ, కార్పొరేటర్లు, దక్షిణ వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# నేడు మంత్రి నారా లోకేష్ రాక..

విశాఖపట్నం, మార్చి 04, మేజర్‌న్యూస్: ఏపీ రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ ఈ నెల 5వ తేదీ గురువారం సాయంత్రం 4.45 గంటలకు వాయుమార్గం ద్వారా విశాఖ కు చేరుకోనున్నారు. మంత్రి రాక సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలకనున్నారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు వాల్తేర్ క్లబ్ లో నిర్వహించనున్న రమణబాబు కుమారుని వివాహ కార్యక్రమంలో మంత్రి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదిస్తారు. వివాహ వేడుక అనంతరం కొంతసేపు స్థానిక నాయకులతో భేటీ కానున్న మంత్రి, విశాఖ అభివృద్ధి, ఐటీ రంగ విస్తరణ, విద్యా రంగ పురోగతి వంటి అంశాలపై చర్చించే అవకాశముంది. అనంతరం మంత్రి విశాఖ నుండి విజయవాడకు బయలుదేరి వెళతారు. మంత్రి పర్యటన సందర్భంగా తగిన భద్రతా మరియు ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# గంజాయి గుట్టు రట్టు..!

**• ట్రాఫిక్ ఎస్సై పాపారావు అప్రమత్తతతో ఇద్దరి అరెస్ట్**
**• అప్రమత్తతతో పెద్ద మత్తు రవాణా అడ్డుకున్న పోలీసులు**

ఆనందపురం, మార్చి 04, మేజర్‌న్యూస్: విశాఖ నగర పరిధిలో మరోసారి గంజాయి రవాణా యత్నం బహిర్గతమైంది. ఆనందపురం మండలం పాలవలస టోల్ ప్లాజా వద్ద అగి ఉన్న బైక్‌ను ఢీకొన్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుంచి భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. ట్రాఫిక్ తనిఖీల్లో భాగంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్సై పాపారావు అనుమానాస్పదంగా కనిపించిన బైక్‌ను ఆపేందుకు ప్రయత్నించగా, బైక్ నియంత్రించలేక అగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే తనిఖీ చేయగా బైక్‌పై తీసుకెళ్తున్న సంచుల్లో 7 ప్యాకెట్లలో సుమారు 14 కేజీల గంజాయి లభ్యమైనట్లు తెలుస్తోంది!!..నిందితులు సునీల్ నగేష్ బండారీ (42) మహారాష్ట్రకు చెందినవాడు కాగా, అనేష్‌న్ (27) ఒడిసాకు చెందినవాడని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. ఒడిసా నుంచి పెందుర్తి ప్రాంతానికి గంజాయి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. నిందితుల నుండి ఒక బైక్, రూ.5,500 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఆనందపురం పోలీసులకు అప్పగించారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల జరిగిన ఓ కారు ప్రమాదం కేసులో కూడా గంజాయి ముఠాను పట్టుకుని ప్రశంసలు అందుకున్న ట్రాఫిక్ ఎస్సై పాపారావు, మరోసారి అప్రమత్తతతో వ్యవహరించి గంజాయి రవాణాను అడ్డుకోవడం విశేషం. ఆయన పనితీరుపై స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ ఘటనతో స్థానిక పోలీసుల నిఘాపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నగరంలో వరుసగా గంజాయి రవాణా ఘటనలు వెలుగులోకి వస్తుండటంతో సమగ్ర నిఘా అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.గంజాయి నిఘా పై స్థానిక పోలీసులు తూతూ మంత్రం గా చర్యలు చేపట్టడం తో గంజాయి అక్రమ రహణ యధావిధిగా ఆనందపురం పోలీసుల కనుసన్నల్ల నుండే వెళ్తున్నట్లు ఆరోపణలు వచ్చిపడుతున్నాయి!

# శ్రీ పోలమాంబ అమ్మవారి జాతరకు సన్నాహాలు

**– ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు**



ఆరిలోవ, మార్చి 4, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ లో కొలువైవున్న గ్రామ దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవములు ఈ నెల 21 అమ్మవారి రాటా మహోత్సవం తో మొదలుకొని 27 నుండి 31 వరకు అంగరంగ వైభవంగా జరుపుటకు ఆలయ ధర్మకర్త కంచు మూర్తి నాగరాజు , ఆలయ అధ్యక్షులు ఒమ్మిరాజు, ప్రధాన కార్యదర్శి కెర్రు తాతారావు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే జాతర మహోత్సవములు ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జరిపించాలని సమావేశంలో మాట్లాడారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించి చూసుకోవాలని కోరారు. భక్తులందరూ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# పద్మనాభం సిఐ పనితీరు బేష్

• పద్మనాభంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించాలంటేే హడల్ • సిపి ఆదేశాలకు అనుకూలంగా విధులు నిర్వహణ





**పద్మనాభం,మార్చి 04, మేజర్‌న్యూస్:** పద్మనాభం ప్రాంత ప్రజలకు గత రెండు సంవత్సరాలుగా సేవలందిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ గతంలో ఇదే పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహించిన సిఐ లకు భిన్నంగా తన మార్కు చూపిస్తున్నారు. గతంలో ఇదే పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ బదిలీ అయ్యి వెళ్లినటువంటి సిఐ లు చాలామంది వివిధ రకాల ఆరోపణలు ఎదుర్కొంటూ వెళ్లినప్పటికీ, ప్రస్తుత సీఐ మాత్రం దానికి భిన్నంగా పద్మనాభం ప్రాంత ప్రజలకు సర్వీస్ అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖపట్నంలో చాలామంది సిఐ లు బదిలీ అయినప్పటికీ, పద్మనాభం సిఐ సిహెచ్ శ్రీధర్ మాత్రం బదిలీ అవ్వకపోవడానికి ముఖ్య ఎటువంటి అవినీతి ఆరోపణలు లేకపోవడం వలనే సీఐ శ్రీధర్ బదిలీ కాకుండా ఉన్నారని స్థానికంగా ఉన్నటువంటి ప్రజల అభిప్రాయం.పద్మనాభం ప్రాంతంలో ఉన్నటువంటి సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇలా ఉండాలి అనే రీతులో సేవలందిస్తున్నారు. వివిధ రకాల సమస్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వచ్చేటటువంటి సామాన్యులకు పెద్దపీట వేస్తూ, వాళ్లకు న్యాయం చేసే విధంగా విధులు నిర్వహించడం గమనార్హం. పద్మనాభం లో వెలసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి కోటి దీపారాధన లో ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా డీసీపీ మణికంఠ ఆధ్వర్యంలో సిపి శంఖబ్రత భాగ్చి ఆదేశాలకు అనుకూలంగా విధులు నిర్వహించి, సిపి సైతం శభాష్ అనే విధంగా విధులు నిర్వహించడం గమనార్హం. అనంతుని దీపోత్సవం ఒక్కటే కాకుండా, తెప్పోత్సవం, రథోత్సవం లో సైతం సిఐ తన మార్కు చూపించారు. పద్మనాభం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో జరుపుకునే పండగలకు సైతం ఎటువంటి గొడవలు అల్లర్లు జరగకుండా బందోబస్తు నిర్వహించడంలో అందరి మన్ననలు పొందటం విశేషం. మిగిలిన మండలాలతో పోల్చుకుంటే పద్మనాభం ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా, ఎప్పటికప్పుడు స్థానిక ప్రజలను హెచ్చరిస్తూ, పండగ సమయాలలో కూడా మీరు మీ కుటుంబాలతో పండగ జరుపుకోండి, మీకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మేము చూసుకుంటాం అనే రీతిలో చెబుతూ పద్మనాభ ప్రాంత ప్రజలకు చేరువయ్యారు. మరీ ముఖ్యంగా పద్మనాభం ప్రాంతంలో ఉన్నటువంటి యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిసవ్వకుండా, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తిస్తూ ఉన్నత శిఖరాలను అవరోదించాలని, అలా కాకుండా గొడవలు పడుతూ, తప్పుడు పనులు చేస్తూ మీయొక్క భవిష్యత్తును పాడు చేసుకోవద్దని యువతకు దిశ, నిర్దేశం చేస్తూ వాళ్లని ఉన్నతమైన మార్గంలో నడిచేలా స్థానిక యువతకు ప్రోత్సాహాన్ని అందించడంలో కూడా ముందుంటారు.అంతేకాకుండా 2025 వ సంవత్సరంలో మద్ది పంచాయతీలో గల తునిపొలం గ్రామంలో ధను శ్రీ అనే 13 ఏళ్ళ బాలిక గెడ్డలో పడి మరణించినప్పటికీ, మృతదేహం దొరకక తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ శోకసంద్రంలో మునిగి ఉన్న సమయంలో ధను శ్రీ మృతదేహాన్ని వెలికి తీయడంలో సిఐ సిహెచ్ శ్రీధర్ ఎనలేని కృషి చేశారు. మరీ ముఖ్యంగా స్టేషన్ సిబ్బందితో కూడా వాళ్ల కష్ట సుఖాలలో తోడుంటూ, విధి నిర్వహణలో సిబ్బందికి ఎలా విధులు నిర్వర్తించాలి అనే దాని మీద కూడా ఆయన యొక్క అనుభవం వాళ్లకు ఉపయోగపడే విధంగా సహకరించే వారని ఆయనతో కలిసి పనిచేసిన సిబ్బంది అందరూ కూడా చెప్పుకోవడం గమనార్హం.

# వాసుపల్లి ఇంటికి జగన్

– ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే గణేశ్ కుమార్ – నూతన వధూవరులు సాకేత్, శ్రావణి దంపతులకు ఆశీర్వాదాలు – దక్షిణ నేతలతో మాటామంతి – భవిష్యత్తు వైసిపిదేనన్న జగన్



**అక్కయ్యపాలెం, మార్చి 4, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటిని సందర్శించారు. ముందుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. మహిళలు హారతులిచ్చి పూలాభిషేకం చేశారు. జై జగన్.. సీఎం అంటూ వాసుపల్లి నివాసం వద్ద అశేష జనవాహిని కి జగన్మోహన్ రెడ్డి అభివాదాలు తెలిపారు. ముందుగా ఇటీవల వివాహం చేసుకున్న వాసుపల్లి రెండో కుమారుడు సాకేత్ , శ్రావణి లను ఆయన ఆశీర్వదించారు. వాసుపల్లి కుటుంబ సభ్యులతో ఫోటో దిగారు. అనంతరం వైసీపీ నేతలతో ఆయన మాట మంతి తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పై స్పందించి, ప్రజల తరఫున పోరాటం చేయాలని పేర్కొన్నారు. చివరగా మనం ప్రజల మంచి కోసమే పోరాటం చేయాలని అన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజి పడవద్దు అని చెప్పారు. అలాగే పార్టీ బలోపేతానికి కూడా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించాలన్నారు. కార్యకర్తలు అందరిని కలుపుకొని వెళ్లాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం నియంతత్వ పోకడలకు శ్రీకారం చుట్టిందని, పార్టీ నేతలపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ, బెదిరింపులకు పాల్పడుతుందని ధ్వజమెత్తారు. ఎవరు అధైర్య పడవద్దు అని చెప్పారు. భవిష్యత్తు వైసిపిదే అని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ప్రజలతో మమేకమవుతూ, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కన్నబాబు, మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, ఎమ్మెల్సీ కోలా గురువులు , మాజీ ఎమ్మెల్యేలు ధర్మాన ప్రసాదరెడ్డి, గొల్ల బాబురావు, తైనాల విజయ్ కుమార్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, వైయస్సార్సీపీ నేతలు పేడాడ రమణకుమారి, ఆల్ఫా కృష్ణ, కార్పొరేటర్లు, దక్షిణ వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నగరాల కార్పోరేషన్ మాజీ చైర్మన్ పోతిన వారి పెళ్ళి వేడుకలో మాజీ మంత్రి అవంతి



**మధురవాడ, మార్చ్ 04, మేజర్‌న్యూస్:** లిఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నగరాల కార్పోరేషన్ మాజీ చైర్మన్, 7వ వార్డు వైసీపీ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు కుమారుడు చి.మనోజ్ కుమార్, చి.ల.సౌ శ్వేత వివాహం పురస్కరించుకుని బుధవారం "పెండ్లి కుమారుడు ని చేసేటి" కార్యక్రమంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమం కి హాజరైన ముత్తం శెట్టి శ్రీనివాసరావు కి పోతిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు – స్థానిక నాయకులు ఘనమైన సాదర స్వాగతం పలికారు. అనంతరం మనోజ్ కుమార్ కు అవంతి శ్రీనివాసరావు పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపి దీవేనలు అందించారు. కాసేపు పోతిన శ్రీనివాసరావు కుటంబ సభ్యులుతో అవంతి సంభాషించారు.

## పోతిన వారి సంగీత వేడుకల్లో సిరమ్మ



**మధురవాడ, మార్చ్ 04, మేజర్‌న్యూస్:** మిదిలాపురి ఉడా కాలనీ, ఐసిఐసిఐ. బ్యాంక్ వెనుక, మధురవాడ లోని పోతిన శ్రీనివాసరావు లక్ష్మీ పరమేశ్వరి దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ సంగీత కార్యక్రమం బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొని పోతిన వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు పాల్గొన్నారు.


**NARSIPATNAM MUNICIPALITY**
**TENDER NOTICE**

Roc. No. 448/2020/E1 Dated: 04-03-2026

Narsipatnam Municipality inviting the following Tenders on 'e'-procurement platform under 15th FC Grant.

| Sl. No. | Grant Name and No. of Works | Tender Call | Total Value | Download Starting Date & Time | Download Ending Date & Time |
|---|---|---|---|---|---|
| 1 | 05 Work (15th FC Grant) | 1st Call | ₹ 91.94 Lakhs | 05-03-2026 by 11:00AM | 18-03-2026 by 04:30 PM |

For details logon to https://tender.apeprocurement.gov.in/
Contact Ph. No. 94941 89575 / 77024 95544

Sd/- J. Surendra
Commissioner
Narsipatnam Municipality




## సెన్సస్--2027 నిర్వహణకు పూర్తిస్థాయిలో అధికారులు సిద్ధం కావాలి

- జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చ్ 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో సెన్సస్--2027 (జనగణన) కార్యక్రమాలను పూర్తిగా పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ శ్రీమతి విజయ క్రిష్ణన్ వారి ఉత్తర్వుల మేరకు బుధవారం ఉదయం అనకాపల్లి పట్టణంలో డైట్ ఇంజనీరింగ్ కాలేజీలో జిల్లా గణన అధికారులకు మూడు రోజులపాటు (మార్చి 4 నుండి 6 మార్చి 2026 వరకు)ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ జిల్లాలో భారత జనాభా గణన-2027 (తొలి దశ) సన్నాహాలు వేగవంతం చేయాలన్నారు. శిక్షణా కార్యక్రమాలు ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా తరగతులలో జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ఉన్న వివిధ విభాగాల అధికారులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. 2011 సంవత్సరం తర్వాత మరల ఇప్పుడు జిల్లాలో సెన్సస్--2027 (జనగణన) చేపడుతున్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఇటువంటి డివియేషన్లు రాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా స్థాయి నోడల్ అధికారులు పాల్గొంటారని, తహశీల్దార్లు (ఛార్జ్ సెన్సస్ ఆఫీసర్స్), మున్సిపల్ కమిషనర్లు మరియు ఎం.పి.డి.ఓ.లు., డిప్యూటీ తహశీల్దార్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ( ఏఎస్ఓలు/డిజిటల్ అసిస్టెంట్లు) తప్పనిసరిగా శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలకు అనధికారికంగా గైర్హాజరైన వారిపై జనాభా గణన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో సెన్సస్ జాయింట్ డైరెక్టర్ దయాసాగర్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రిను కలిసిన ఖాజీపాలెం యువనాయకులు నాగేంద్ర



**అచ్చుతాపురం, మార్చ్ 4, మేజర్‌న్యూస్:** అరకులో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాజీ పాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు సగరపు నాగేంద్ర బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ను అచ్యుతాపురం మండల యువ నాయకుడు సగరపు నాగేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు.

# రూ.ఐదు కోట్ల ప్రభుత్వ భూమిపై నాయకుల కన్ను

- రెండున్నర ఎకరాల లే అవుట్ మిగులు భూమికి స్కెచ్
- నకిలీ పట్టాలతో నొక్కేసే ప్రయత్నం - నీళ్లు నములుతున్న రెవెన్యూ శాఖ - క్రిమినల్ చర్యలకు పూనుకోరా?



**అనకాపల్లి, మార్చి 4, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. కుంచంగి గ్రామంలో గత ప్రభుత్వంలో జరిగిన ల్యాండ్ పూలింగ్ కొరకు తీసుకున్న భూమిలో వీఎంఆర్డీఏ లే అవుట్ వేయగా మిగులు భూమిపై స్థానిక నాయకుల కన్ను పడింది. గ్రామ సర్వే నంబరు 377/63లో 9.5 సెంట్లు, 378/1లో 53.5 సెంట్లు, 379/18లో 1.66 ఎకరాలు, 380/1లో 20 సెంట్లు వెరసి 2.49 ఎకరాలు భూమి వీఎంఆర్డీఏ లే అవుట్ వేయగా మిగులు భూమి ఉందని గమనించిన స్థానిక నాయకులు వారి వారి కుటుంబ సభ్యుల పేరున ఐదేసి పట్టాలు చొప్పున నకిలీ పట్టాలు పుట్టించి దర్జాగా షెడ్డులు నిర్మించి ఆక్రమణలు చేపడుతున్నారు. సుమారు 5 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు బహిరంగంగా సిద్దపడుతున్నారు. వాస్తవంగా అయితే అసైన్మెంట్ ల్యాండ్ వాడుకకు, వ్యవసాయానికే తప్పా అమ్మకాలు చేయరాదని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికి రెవెన్యూ అధికారుల మౌనం పాటించడం వెనుక అర్దం ఏమిటని పలువురు గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇంతలా బరితెగించి ఆక్రమణలు చేస్తున్నా ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం విశేషంగా ఇక్కడ ప్రజలు చెవులు కొరుక్కోంటున్నారు.

# రోడ్లు మరమ్మతులకు రు. 789 లక్షలు మంజూరు

- త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు - మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి వెల్లడి




**దేవరాపల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:** మాడుగుల నియోజకవర్గం పరిధిలో ఉన్న 13 రోడ్లు మరమ్మతులు కోసం రూ. 789 లక్షలు మంజూరు చేసినట్లు మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన ఒక ప్రకటనలో వివరించారు. వరహాపురం నుండి విజయరామరాజుపేట వయా తుని వలస వరకు, చోడవరం నుండి చీడికాడ వరకు 13.840 కిలోమీటర్ల మేర రూ. 300 లక్షల మంజూరు చేశామన్నారు. బి ఎన్ రోడ్డు నుండి కోనాం వయా అప్పలరాజుపురం వరకు 14.400 కిలోమీటర్ల మేర రూ. 285 లక్షలు, మాడుగుల బ్రాంచ్ రోడ్డు 3.785 కిలోమీటర్ రూ.60 లక్షలు, సబ్బవరం నుండి కె కోటపాడు వయా కొత్తవలస రోడ్డు 5.800 కిలోమీటర్ల మేర రూ.40 లక్షలు, వడ్డాది - కింతలి రోడ్డు నుండి రోడ్డు వయా గొటివాడ 8.400 కిలోమీటర్ల మేర రూ. 40 లక్షలు మంజూరు చేసామన్నారు. గవరవరం నుండి కాశీపురం రోడ్డు 3.470 కిలోమీటర్ల మేర రూ. 25 లక్షలు, రావికమతం నుండి కింతలి రోడ్డు 3.250 కిలోమీటర్ల మేర రూ.ఆరు లక్షలు, మాడుగుల ఆర్ అండ్ బి రోడ్డు నుండి పాడేరు ఆర్ అండ్ బి రోడ్డు వయా తప్పకుండా కేజే పురం వరకు 4.000 కిలోమీటర్ల మేర రూ. 5 లక్షలు, దేవరాపల్లి పెదకోట రోడ్డు నుండి పినకోట రోడ్డు వరకు 4.500 కిలోమీటర్ల మేర రూ. 5 లక్షలు, పెద గోగాడ నుండి తిరుగుబడి ఆర్ అండ్ బి రోడ్డు నుండి తురువోలు రోడ్డు వరకు 7.486 కిలోమీటర్ల మేర రూ. ఐదు లక్షలు, కింతలి ఆర్ అండ్ బి రోడ్డు నుండి రావికమతం ఆర్ అండ్ బి వయా వొమ్మలి, విజేపురం వరకు 3.000 కిలోమీటర్ల మేర రూ. ఎనిమిది లక్షలు, చీడికాడ ఆర్ అండ్ బి రోడ్డు నుండి వయా మంచాల వరకు 7.600 కిలోమీటర్ల మేర రూ. 5 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు.

# ఎంవిఆర్ చేతుల మీదుగా కొత్త జెసిబి ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 4, మేజర్ న్యూస్:** ఎం వి ఆర్ పట్ల అచంచలమైన అభిమానంతో ముందుకు సాగుతున్న జిల్లాలోని చోడవరం నియోజవర్గ పరిధి ముదుర్తి గ్రామానికి చెందిన కడిమి వెంకట్ తన వ్యాపార విస్తరణలో భాగంగా కొత్త జెసిబి యంత్రాన్ని కొనుగోలు చేసి, బుధవారం పట్టణంలోని నరసింగరావుపేటలో గల ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయం నందు ప్రముఖ వ్యాపారవేత్త, సహృదయుడు అయిన ఎం.వి.ఆర్ చేతుల మీదుగా ప్రారంభింపజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఎం.వి.ఆర్ అభిమానులు, స్థానిక నాయకులు, స్నేహితులు హాజరై వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జెసిబి వాహనానికి పూజలు నిర్వహించి, ఎం.వి.ఆర్ ఆశీస్సులతో ప్రారంభించడం అక్కడి వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంగా ముదుర్తి కడిమి వెంకట్ మాట్లాడుతూ, ఎం.వి.ఆర్ ప్రోత్సాహం, మార్గదర్శకత్వం నాకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందన్నారు.ఆయన ఆశీస్సులతోనే నేను ప్రతి కొత్త అడుగు వేస్తున్నానన్నారు. ఈ జెసిబి ద్వారా నిర్మాణ, అభివృద్ధి పనుల్లో ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తానని పేర్కొన్నారు.అదేవిధంగా, ఎం.వి.ఆర్ మాట్లాడుతూ, వెంకట్ లో ఉన్న పట్టుదల, నిబద్ధత నాకు ఎంతో నచ్చాయన్నారు. యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం మంచి విషయమన్నారు. ఆయన విజయపథంలో ఇంకా ఎన్నో శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటునానని ఎం వి ఆర్ వెంకట్ అభివృద్ధిని కొనియాడారు. సేవాభావంతో పని చేస్తే మరింత ఉన్నత స్థానాలు సాధించవచ్చని ఆశీర్వదించారు. అనకాపల్లి లో జరిగిన ఈ కార్యక్రమం ఎం.వి.ఆర్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. వ్యాపారాభివృద్ధితో పాటు సమాజ సేవలో కూడా ముందుండాలని అందరూ వెంకట్‌కు ఆశీర్వచనాలు అందించారు. దీనిలో భాగంగా ఎం వి ఆర్ కు పూలమాలవేసి దుస్సాలువ కప్పి జ్ఞాపికను అందించి కడిమి బ్రదర్స్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యుడు గైపూరి రాజు తో పాటు ఎం వి ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కొలతలతో పని చేస్తే పూర్తి వేతనం

**– ఏపీఓ కె.సాయిరాం**



**బాడంగి, మార్చి 4 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఉపాధి హామీ పనులు పూర్తి చేస్తే రోజుకు రూ.307 పూర్తి వేతనం పొందవచ్చని ఏపీఓ కె.సాయిరాం స్పష్టం చేశారు. బుధవారం మండలం లోని కోడూరు మధుర గ్రామపంచాయతీ పరిధిలోని అచ్చియ్యపేట గ్రామంలో జగ్గంపూడి చెరువు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ వేతనదారులు రెండు పూటలా సమర్థవంతంగా పనిచేసి ప్రభుత్వ ప్రమాణాల మేరకు కొలతలు పూర్తి చేస్తే పూర్తి వేతనం అందుతుందని తెలిపారు. రోజు రోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పనిస్థలాల్లో త్రాగునీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టె వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండేలా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పనికి 118 మంది కార్మికులకు డిమాండ్ నమోదై ఉండగా, కేవలం 54 మంది మాత్రమే హాజరైనట్లు వెల్లడించారు. ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కార్మికులు పూర్తి స్థాయిలో పనులకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను గ్రామస్థులు వినియోగించుకుని ఆర్థికంగా లాభపడాలని ఏపీఓ సూచించారు.

## ముస్లింల సమస్యలను పరిష్కరించాలి

**– ఎంపీ కలిశెట్టికి ముస్లింల వేడుకోలు**





**పూసపాటి రేగ, మార్చి 4, మేజర్ న్యూస్ :** ముస్లిం సోదరుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేయనున్నట్లు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శ్రీకాకుళం నుంచి విజయనగరం వైపు వెళుతూ మార్గమధ్యలో పూసపాటిరేగ జాతీయ రహదారి పక్కన ఉన్న ముస్లిం సోదరులను ఎంపీ అప్పలనాయుడు బుధవారం కలిశారు. ఎంపీ అప్పలనాయుడు వస్తున్నారన్న విషయం తెలుసుకోవడంతో తెదేపా నాయకుడు, మండల తెదేపా ప్రధాన కార్యదర్శి అయిన పిన్నింటి సన్యాసినాయుడు ముస్లిం సోదరులతో కలిసి ఎంపీ కలిశెట్టి ఘనంగా స్వాగతం పలికారు. రహదారి పట్టణం ఉన్న ముస్లిం సోదరులు తమకు శాశ్విత నివాసం గాని, ఇండ్ల స్థలాలు గాని లేవని, కనీసం ముస్లింలు చనిపోతే వారిని పూర్చేందుకు స్మశాన స్థలం కూడా లేదని ఎంపీ అప్పలనాయుడు దృష్టికి ముస్లింలు తమ సమస్యలను ఏకరవు పెట్టారు. అనంతరం మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు కూడా చేశారు. అనంతరం ఎంపీ అప్పలనాయుడుకు ముస్లింలు దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదులో ముస్లిం పెద్దలు షేక్ ఖాసిం భాయి,షేక్ హుస్సేన్, షేక్ రామా సాహెబ్, షేక్ బుచ్చి సాహెబ్, షేక్ దర్గా సాహెబ్, మహమ్మద్ ఫుదేల్ ఖాన్, షేక్ హుస్సేన్ (అయ్యప్ప), తెదేపా నాయకుడు కప్పల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు భద్రతతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : డీఎస్పీ రాఘవులు



**గుర్ల, మార్చి 4, మేజర్ న్యూస్ :** మహిళలంతా భద్రతతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకొన్నప్పుడు వారికి పూర్తిస్థాయిలో రక్షణ ఉంటుందని చీపురుపల్లి డివిజన్ డిఎస్పి రాఘవులు తెలిపారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ కార్యాలయం నందు మహిళా పోలీసులకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా మార్చి 3నుండి వారం రోజులు పాటు డివిజన్ పరిధిలో, అనేక ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. మహిళల భద్రత కోసం పోలీసుశాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని, పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో వుండి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లు చిన్న పిల్లల భద్రత కోసం హెల్ప్ లైన్ నెంబర్:1098, మహిళలు బద్రతకు హెల్ప్ లైన్ నెంబర్:181, పోలీస్ హెల్ప్ లైన్:100/112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్:1930 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయ సహకారాలు తీసుకావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎదుటి వ్యక్తి నుండి మనం ఎలా రక్షణ పొందాలి అనే అవసరం పై చక్కనైన ప్రదర్శన చేస్తూ కరాటి అధ్యాపకుడి ద్వారా అవగాహన కల్పించారు.సిఐ శంకర్రావు మాట్లాడుతూ ఆత్మరక్షణ పొందేటప్పుడు మనో ధైర్యంగా ఉండాలని అప్పుడే మనకు రక్షణ ఉంటుందన్నారు. చదువుతోపాటు పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం పై అవగాహన పొందాల న్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్రావు,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నారాయణరావు పాల్గొన్నారు.

## మండల స్థాయి విజ్ఞాన వారోత్సవాల పోటీలు



**నెల్లిమర్ల, మార్చి 4 (మేజర్ న్యూస్) :** నెల్లిమర్ల ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం విజ్ఞాన వారోత్సవాల పోటీలు నిర్వహించారు. ఎంఈఓ యుఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు 6,7,8 తరగతుల విద్యార్థులకు విజ్ఞాన వారోత్సవాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో నిలిచిన విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

## బెల్లం తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున



**బాడంగి, మార్చి 4, మేజర్ న్యూస్ :** స్థానిక ఎత్తు బ్రిడ్జి సమీపంలో గల నాబార్డ్ సహకారంతో నిర్వహిస్తున్న రైతుల జట్టు ఎఫ్‌పీసీ బెల్లం తయారీ కేంద్రాన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి) చైర్మన్ కిమిడి నాగార్జున బుధవారం పరిశీలించారు. కేంద్రంలోని తయారీ విధానాలు, యంత్రాంగం, నాణ్యత ప్రమాణాలను సమీక్షించి పలు సూచనలు చేశారు.రైతులకు బెల్లం తయారీపై అవసరమైన సాంకేతిక సలహాలు అందించేందుకు డిసిసిబి ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. గ్రామాల్లో వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టి చెరుకు సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సమీపంలోని దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించి సీఈఓ శాంతితో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి యూనిట్ల స్థాపనకు ప్రణాళికాబద్ధ ప్రతిపాదనలు తీసుకువస్తే పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిసిసిబి సీఈఓ ఉమామహేశ్వరరావు, జీఎం సత్యనారాయణ, ప్రసాద్, ముకుందరావు, రామభద్రపురం, తెర్లాం బ్యాంకు మేనేజర్లు, డిసిసిబి విజయనగరం సిబ్బంది, రైతుల జట్టు సభ్యులు, దీక్షా సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, మార్చి 04 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి పట్టణంలో వంగపండు శ్రీరాములు నాయుడు తమ్ముడు వంగపండు పారన్నాయుడు కుమార్తె అనూష వివాహ ఆహ్వానం మేరకు హాజరైన మాజీ శాసనసభ్యులు శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెండ్లి కుమార్తె అనూషను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ , బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షులు తమ్మిరెడ్డి దామోదరావు, కోమటిపల్లి మాజీ సర్పంచ్ గొట్టాపు అప్పారావు, వాడాడ గ్రామం గొట్టాపు రామారావు, చప్ప చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్ విద్యార్థినిలకు అవగాహన



**రామభద్రపురం, మార్చి 4 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు పురష్కరించుకొని బుధవారం ఆరిక తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, కస్తూరిభా పాఠశాల విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్‌పై బొబ్బిలి రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలు ప్రమాద సమయంలో ఉన్నప్పుడు కరాటే, క సింగూ వంటివి నేర్చుకోవడం ద్వారా తమనుతాము రక్షించుకోవచ్చున న్నారు. ఆత్మరక్షణ కోసం ఇటువంటి విద్యలు బాలికలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. బస్టాప్ వద్ద ఎవరైనా మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలపై ఎవరైనా దాడులు చేసినా, ఈవ్‌జింగ్ చేసినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం బొబ్బిలిలో టౌన్ పోలీసు పరిధిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తు న్నామని, యువత ఇందులో పాల్గొనాలని కోరారు.

# సింహగిరిపై పుష్పాల వైభవం...

**● సీతారాముల దివ్య పుష్పయాగం ● పూల పరిమళాల్లో సింహాచలం ● సీతారాముల సేవలో భక్తజనం ● వేదఘోషల మధ్య నయనానందకరంగా**



సింహాచలం, మార్చి 4, మేజర్ న్యూస్: సింహాచల పుణ్యక్షేత్రంలో భక్తి, వైభవాలు మరింత వెల్లివిరిశాయి. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ సీతారామస్వామి వారి సన్నిధిలో బుధవారం "శ్రీ పుష్పయాగం" అతి కమనీయంగా, భక్తి ప్రపూర్ణంగా నిర్వహించారు. ఇటీవల ఘనంగా ముగిసిన వార్షిక కళ్యాణ మహోత్సవాల అనంతర కార్యక్రమాలలో భాగంగా ఈ పుష్పయాగం వైభవంగా జరిగింది. గంగధార చెంత వెలసిన సీతారామస్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు పది రకాలకుపైగా దేశవాళీ పుష్పాలు, సుగంధభరితమైన పూలతో స్వామి, అమ్మవార్లకు పుష్పాభిషేకం చేశారు. వేదఘోషలు, మంత్రపుష్పాలు, మంగళాశాసనాల మధ్య స్వామివారికి పుష్పయాగం జరుగుతుండగా భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఈ విశేష పర్వదినం సందర్భంగా దేవస్థానం ఈవో జె. వెంకటరావు ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్ సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, ప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు.సింహగిరిపై సుగంధ పుష్పాల పరిమళాలు వ్యాపించగా, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు ఈ దివ్య ఘట్టాన్ని తిలకించి పునీతులయ్యారు. దేవస్థానం నిర్వహించిన ఈ పుష్పయాగం సింహాచల క్షేత్ర మహిమను మరింత ప్రతిష్ఠాత్మకంగా చాటిచెప్పింది.

# మహిళా దినోత్సవ వారోత్సవాల్లో బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ

**- విద్యార్థినుల భద్రతకు పోలీసుల ప్రత్యేక చొరవ**

**- పాఠశాలలు, కళాశాలల్లో తైక్వాండో శిక్షణ**

**- ఆపద వేళ ధైర్యంగా నిలబడేలా బాలికలకు మార్గదర్శనం**






**పూర్ణమార్కెట్, మార్చి 4, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో బాలికల భద్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. మార్షల్ ఆర్ట్స్ ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థినులకు తైక్వాండో ఆధారిత ఆత్మరక్షణ పద్ధతులను ప్రాయోగికంగా నేర్పించారు. ఆపద సమయంలో ఎలా స్పందించాలి, అనుమానాస్పద పరిస్థితులను ఎలా గుర్తించాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలి వంటి అంశాలపై నిపుణులు వివరించారు. ప్రదర్శనల రూపంలో చూపించిన పద్ధతులు విద్యార్థినులను ఆకట్టుకున్నాయి. బాలికల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అధికారులు తెలిపారు. మహిళల భద్రతపై అవగాహన పెంచడం, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, తమకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని వారు కోరారు.మహిళా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని పోలీసు శాఖ చేపట్టిన ఈ చర్య నగరంలో ప్రశంసలు అందుకుంటోంది.

# నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

**- మందుబాబులకు పోలీసులు చుక్కలు - మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు - రాత్రివేళ ప్రత్యేక తనిఖీలు - నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు**






**విశాఖ క్రైం, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి కారణంగా అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించిన సిపి శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు నగరంలోని పలు పోలీస్ స్టేషన్ పరిధుల్లో విస్తృతంగా "డ్రంక్ అండ్ డ్రైవ్" తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులు, జంక్షన్లు, వాణిజ్య ప్రాంతాలు మరియు రాత్రివేళ రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురిపై కేసులు నమోదు చేయడమే కాకుండా, వాహనాలను స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచేందుకు చర్యలు ప్రారంభించారు. పోలీసులు శ్వాస పరీక్ష యంత్రాల ద్వారా తనిఖీలు నిర్వహించి, చట్ట పరిమితిని మించి మద్యం సేవించిన వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. కొంతమంది డ్రైవర్లకు భారీ జరిమానాలు విధించగా, మరికొందరికి డ్రైవింగ్ లైసెన్సుల సస్పెన్షన్ ప్రక్రియ ప్రారంభించినట్లు ట్రాఫిక్ ఉన్నతాధికారులు తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఈ తరహా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు చట్టాలను గౌరవించి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. "మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్ట విరుద్ధమే కాదు, ప్రాణాంతకమైంది కూడా" అని ఆయన హెచ్చరించారు. నగర ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్‌పై పలువురు పౌరులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలతో సురక్షితంగా ప్రయాణించే హక్కును కాపాడేందుకు ఇలాంటి చర్యలు అవసరమని అభిప్రాయపడుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలతో నగరంలో ట్రాఫిక్ క్రమశిక్షణ పెరుగుతుందని, ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతుందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వికలాంగులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు

**- అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు - వికలాంగ విద్యార్థుల డ్రాపౌట్‌లపై ప్రత్యేక నిఘా - సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారంలో ఆలస్యం సహించేది లేదు - జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో సంక్షేమ పథకాల సమీక్ష**

**విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో వికలాంగుల హక్కుల చట్టం మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి సంబంధించిన నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించారు.రైట్ ఆఫ్ పెర్సన్స్ విత్ డిసబిలిటీస్ యాక్ట్ 2016 మరియు రాష్ట్ర వికలాంగుల హక్కుల నియమాలు--2023 ప్రకారం వికలాంగుల పునరావాసం, సాధికారత, ప్రభుత్వ పథకాల సమర్థ అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం సమర్థంగా అమలు కావాలని, 60 రెట్రోఫిటెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ వేగవంతం చేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మల్టీ స్కిల్డ్ మెడికల్ కౌన్సెలర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, భవనాల్లో ర్యాంపులు, హ్యాండ్‌రైళ్లు, యాక్సెసిబుల్ టాయిలెట్లు, ప్రత్యేక పార్కింగ్ వంటి సౌకర్యాలు తక్షణం కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హెచ్‌ఓడీలకు ఆదేశించారు. వికలాంగ విద్యార్థుల ప్రవేశాలు, డ్రాపౌట్‌ల గుర్తింపులో నిర్లక్ష్యం వహించరాదని, ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని స్పష్టం చేశారు. అలాగే మయింటెనెన్స్ అండ్ వెల్ఫర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సిటిజన్ యాక్ట్ 2007 ప్రకారం సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగరాదని హెచ్చరించారు. సీనియర్ సిటిజన్లు దాఖలు చేసే పిటిషన్లను 90 రోజుల్లోపు పరిష్కరించాలని, చట్టంపై విస్తృత అవగాహన శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సీనియర్ పౌరులకు ప్రత్యేక పడకలు, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స సౌకర్యాలు కల్పించాలని, ఆసుపత్రులు, దేవాలయాలు, పోస్టాఫీసుల్లో ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా న్యాయ సేవల సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం ప్రచారం పెంచి, వారి ప్రాణ--ఆస్తి రక్షణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఆర్డీవో సుధాసాగర్, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ కవిత మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తూరు రాజకీయాల్లో "ప్రకంపనలు"

- అధికార తెలుగు దేశం పార్టీ లో జనసేన అలజడి.
- అసంతృప్తులకు ఎమ్మెల్యే గోవిందుడు బుజ్జగింపులు.
- మండలంలో పలువురు దేశం నాయకులకు ఎమ్మెల్యే ఫోన్.

**కొత్తూరు మార్చి 04(మేజర్ న్యూస్ )** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం రాజకీయాల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అధికార తెలుగుదేశం పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ మండలం లోని మెట్టూరు బిట్ వన్ కు చెందిన వైసీపీ కి చెందిన బూర్లే శ్రీనివాసరావు జనసేన తీర్థం తీసుకొనగా, కొత్తూరు టిడిపి నేతలు మాజీ యంపిటిసి చోడవరపు జోగినాయుడు, లోతుగెడ్డ జనార్ధన రావు పెద్దిన అమర్నాద్, కొర్రరివి జనసేన లోనికి చేరడానికి నిర్ణయించగా మరి కొంతమంది దేశం నేతలు జరుపుతున్న చర్చలు సఫలీకృత మైనట్లు విశ్వాస నీయ సమాచారం.ముఖ్యం గా తెలుగుదేశం పార్టీలో తీవ్ర అసంతృప్తి గూడు కట్టుకోంది. మండలం లో ని తెలుగుదేశం పార్టీ మూడు వర్గాలుగా చీలిపోయింది. దీనికి తోడు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పై ద్వితీయ శ్రేణి నాయకులు కొంత మంది గత కొంత కాలం నుండి దూరంగా ఉంటున్నారు. ఎమ్మెల్యే తమకు పట్టించు కోవడం లేదని, జనసేన లో చేరితే మనుగడ ఉంటుందన్న భావం తో జనసేన లో చేరేందుకు సిద్దపడుతున్నారు.ఎమ్మెల్యే గోవిందరావు విజయానికి కృషి చేసిన





వారు ఆయనకు దూరంగా ఉండడం గమనార్హం. సుడా చైర్మన్ కోరికాన రవికుమార్, ఆయన సతీమణి భావానీ తో సన్నితంగా ఉండే నాయకులకు ఎమ్మెల్యే గోవిందరావు వ్యక్తిగతంగా అందరికీ ఫోన్లు చేస్తూ పార్టీలో కొనసాగాలని , పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తానని చెబుతున్నట్లు తెలిసింది. అయితే కొంతమంది ఎమ్మెల్యే ఎన్నికై రెండు సంవత్స రాలు అవుతుంది తమకు ఏమి చేశారని ప్రశ్నిశించి నట్లు సమాచారం. ఏదైమైనా ఎమ్మెల్యే గోవిందరావు పార్టీ చక్కదిద్దేందుకు ముమ్మర ప్రయత్నాలు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా మండల నాయకత్వం పై తీవ్ర అసంతృప్తి జ్వలాలు ఉన్నాయి. మండల నాయకత్వం సరైనది లేకపోవడం వల్ల అభివృద్ధి పనులు లేకపోవడం వంటి చర్యలు కార్యకర్తల్లో అసంతృప్తి గూడు కట్టుకొన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చి రెండేళ్ళు లోనే పెద్దఎత్తున అసంతృప్తి చోటు చేసుకొంది. ఇప్పటి నుండే తెలుగుదేశం నుండి మిత్ర పక్షమైన జనసేన లోనికి చేరికలు ప్రారంభ మయ్యాయంటే సంతృప్తి ఏమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చునన్న భావం సర్వత్రా వ్యక్తమౌతోంది.నియోజకవర్గంలోజనసేన బలోపేతానికి సుడా చైర్మన్ రవికుమార్ చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృత మౌతున్నాయి. ముఖ్యం గా పార్టీ విస్తరణ కు నియోజకవర్గం లో టిడిపి, వైసీపీ నాయకులతో స్వయం గా కలసి మంతనాలు జరుపుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పాతపట్నం కూటమి కి బీటలు వారే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ బడ్జెట్‌కు బలమైన మద్దతు



**శ్రీకాకుళం మార్చి 4 మేజర్ న్యూస్ :**బుధవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సభ ముందు ఉంచిన డిమాండ్-14 కింద వైద్యం మరియు ఆరోగ్యశాఖకు కేటాయించిన సుమారురూ.13 వేల కోట్ల బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను అనిఎమ్మెల్యే తెలిపారు . గత ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర వైద్య ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదిఅని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు లేకపోవడం, మందుల కొరత, రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల లేమి వంటి పరిస్థితులు నెలకొన్నాయి. భవనాలకు పార్టీ రంగులు వేయడంపై చూపిన శ్రద్ధ, రోగుల చికిత్సపై చూపలేదని విమర్శించారు.ఆరోగ్యశ్రీ బకాయిలను వేల కోట్ల రూపాయలుగా ఉద్దేశపూర్వకంగా పెంచి, ఆరోగ్యశ్రీని "అనారోగ్యశ్రీ"గా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో పేదలకు వైద్యం అందకుండా చేసి వారి ప్రాణాలతో చలగాటమాడారని ఆరోపించారు. ఐదేళ్ల పాటు వ్యవస్థను నాశనం చేసిన వారు ఇప్పుడు నీతులు చెబుతున్నారని అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం చిత్తశుద్ధితో మార్పులు తీసుకొస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ఆరోగ్యశ్రీ బకాయిలను దశలవారీగా చెల్లిస్తూ పేదలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచామని, మారుమూల గ్రామాల్లో సైతం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు.ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లాలో ఆసుపత్రుల మౌలిక సదుపాయాల అభివృద్ధికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖాళీ పోస్టులను భర్తీ చేస్తూ, మూడు పీహెచ్‌సీలను అప్‌డేట్ చేసి దాదాపు సుమారు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డ్రగ్ కంట్రోల్ భవనాన్ని పూర్తి చేశామని వెల్లడించారు.శ్రీకాకుళం జీజీహెచ్( రిమ్స్ )లో దాదాపు గా సుమారు రూ.35 కోట్లతో నిర్మాణంలో ఉన్న భవనాన్ని పూర్తి చేసి, అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించామని తెలిపారు. ఇటీవల డయేరియా వ్యాప్తి సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ మరియు ఆరోగ్యశాఖ మంత్రులు, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సమన్వయంతో పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తెచ్చారని పేర్కొన్నారు. దీన్ని తట్టుకోలేక వై సి పి నాయకులూ అలజడులు సృష్టించడానికి ప్రయత్నించారు గాని వాటిని మా శ్రీకాకుళం ప్రజల మద్దతు దాన్ని కూడా అధిగమించామని స్థానిక ఎమ్మెల్యే శంకర్ తెలిపారు .సింగుపురం పీహెచ్‌సీకి కొత్త భవనం మంజూరు చేయాలని, శ్రీకాకుళం జీజీహెచ్( రిమ్స్ )లో ఇప్పటికే ఉన్న 9 సూపర్ స్పెషాలిటీ విభాగాలకు అదనంగా మరో మూడు విభాగాలు మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం 500 పడకల ఆసుపత్రిగా ఉన్న జీజీహెచ్( రిమ్స్ )ను 930 పడకలకు అప్‌గ్రేడ్ చేసిన నేపథ్యంలో అవసరమైన సిబ్బంది, మౌలిక సదుపాయాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు.అలాగే జీజీహెచ్( రిమ్స్ )కు ప్రత్యేక నీటి సరఫరా వ్యవస్థ, సమగ్ర డ్రైనేజ్ సిస్టమ్, మినిస్టీరియల్ స్టాఫ్, సెక్యూరిటీ, శానిటేషన్ సిబ్బందిష్ట్ర నియామకం అత్యవసరమని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యం శ్రీరామరక్షగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్రాన్ని "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.




# పరిశ్రమల్లో 70 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకే కల్పించే నిబంధన అమలు చేయాలి



**రణస్థలం, మార్చి 4,మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఈరోజు పరిశ్రమల అభివృద్ధి, ఎమ్ఎస్ఇల బలోపేతం మరియు స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై మాట్లాడే అవకాశం లభించిందని ఎచ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు అన్నారు.గత ప్రభుత్వ పాలనలో పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావడానికి వెనుకంజ వేసిన పరిస్థితి ఉండగా, ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 20 నెలల్లోనే సుమారు రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రావడం అభివృద్ధి దిశగా ఒక మంచి సంకేతమని సభలో ప్రస్తావించాను."ఇంటికో ఉద్యోగం కాదు... ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలి" అనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆశయానికి అనుగుణంగా యువతను పారిశ్రామిక రంగంలో ముందుకు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించాను.విజన్ 2047 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఎంఎస్ఎంఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 నుండి రూ.10 కోట్ల వరకు కొలేటరల్ ఫ్రీ లోన్లను యువ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరాను.అలాగే ఎం ఎస్ ఎం ఈ ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా పారిశ్రామికవేత్తల సమస్యలను 90 రోజుల్లో పరిష్కరించాలనే నిబంధన ఉన్నప్పటికీ, సిబ్బంది కొరత కారణంగా సంవత్సరాల తరబడి ఆలస్యం అవుతున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను.నా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని డాక్టర్ రెడ్డీస్, అరబిందో వంటి పెద్ద ఫార్మా పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం, వ్యర్థ జలాల వల్ల మత్స్యకారులు మరియు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభలో ఆవేదన వ్యక్తం చేశాను.అలాగే నియోజకవర్గంలోని పరిశ్రమల్లో సుమారు 33,000 మంది పనిచేస్తుండగా, స్థానికులకు కేవలం 3,000 లోపే ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలియజేసి, పరిశ్రమల్లో 70% ఉద్యోగాలు స్థానిక యువతకే కల్పించే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరాను.పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని ఆశిస్తున్నాని అన్నారు.

# మహిళా వారోత్సవాలలో ఆత్మ రక్షణ పై అవగాహన



**శ్రీకాకుళం మార్చి 4 మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం పట్టణంలోని మహిళా కళాశాల ఆడిటోరియంలో మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా శ్రీకాకుళం మహిళా పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారీమణి పర్యవేక్షణలో, శక్తి టీం ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహనతో పాటు మహిళలు బాలికలు ఆత్మ రక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను, ఆత్మరక్షణలో టైక్వాండో ఉపయోగాలను తెలియజేశారు. ప్రతి మహిళ ప్రమాద సమయంలో ధైర్యంగా ఎదుర్కొనే విధానాన్ని వివరించారు. శక్తి యాప్ సహాయంతో తక్షణ పోలీస్ సహాయాన్ని పొందవచ్చునని, మహిళా చట్టాల కోసం, బాలికా సంరక్షణ చట్టాల గురించి ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ కె.వి రమణ మాట్లాడుతూ మహిళా బాలికా సంరక్షణకు ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను రూపొందిస్తుందని, మహిళలందరూ చట్టాలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఎస్పీ వివేకనంద, సర్కిల్ ఇన్స్పెక్టర్ నారీమణి, వివిధ స్టేషన్ ఎస్ఐలు, శ్రీకాకుళం శక్తి టీం1 ఇన్చార్జ్ ఏఎస్ఐ అరుణ్ కుమారి, టీం సభ్యులు పాల్గొన్నారు.




## వెంకటరావు సేవలు మరువలేనివి : ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్



**సీతంపేట ఫిబ్రవరి 4 (మేజర్ న్యూస్) :** సీతంపేట ఐటిడిఏ కార్యాలయంలో డిస్పాచ్ విభాగంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసిన వెంకటరావు సేవలు మరువలేనివని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం వెంకటరావు రిటైర్మెంట్ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఐటిడిఏ పీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో వెంకటరావు నిబద్ధతతో పనిచేసేవారని, సమయపాలన పక్కాగా పాటించేవారన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో, అధికారులు, ఉద్యోగులు వెంకటరావుకి దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఐటిడిఏ ఏవో సునీల్, అకౌంట్ ఆఫీసర్ విజయరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## కోట సీతారాంపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**సీతానగరం మార్చి 4 (మేజర్ న్యూస్) :** సీతానగరం మండలంలోని కోట సీతారాంపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ఒక సంపూర్ణ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. ఇందుకోసం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, వాటిపై తీసుకున్న చర్యలు వివరించాలని అధికారులను కోరారు. బుధవారం ఆయన ఛాంబరులో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో కలెక్టర్ వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, మత్స్య, సంబంధిత శాఖాధికారులకు ఆయన పలు కీలక సూచనలు చేశారు. రైతులు తక్కువ శ్రమతో అధిక దిగుబడి మరియు రాబడినిచ్చే పంటల వైపు మొగ్గు చూపేలా వ్యవసాయ, ఉద్యానవన అధికారులు ప్రోత్సహించాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా ఏ నేలకు ఏ పంట అనువైనదో శాస్త్రవేత్తలు వివరించాలని, అందుకు తగినట్లుగా చర్యలు చేపట్టాలన్నారు. విత్తనం నాటినప్పటి నుండి విక్రయం వరకు రైతులకు భరోసా కల్పించాలని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేసేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయేతర కుటుంబాలకు ప్రాధాన్యతనిస్తూ, వారి ద్వారా కోళ్ల పెంపకం వంటి వాటి ద్వారా ఆదాయ వనరులను పెంచాలని సూచించారు. పరిశ్రమల శాఖ ద్వారా నిరుద్యోగులను గుర్తించి వారికి కొత్త యూనిట్ల స్థాపనలో తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు.

పాడి పశువులు ఉన్న కుటుంబాలకు కేవలం పాలు అమ్మడమే కాకుండా, పన్నీరు వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇచ్చి, అధిక ఆదాయం పొందేలా చూడాలని సూచించారు. గ్రామంలో ఫిష్ ట్యాంకులను ఏర్పాటు చేసి చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని, అలాగే, పారిశుధ్యంలో గ్రామం ప్రథమ స్థానంలో ఉండాలని, దోమల నివారణకు గంబూషియా చేపలను నీటి నిల్వల్లో విడిచిపెట్టాలని ఆదేశించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, ఇందుకు తగిన విధంగా గ్రామంలో ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. శత శాతం టీకాలు వేయడం జరిగిందని డిఎంహెచ్‌ఓ కలెక్టరుకు వివరించారు. ప్రభుత్వం ఆయా శాఖల ద్వారా అందించే పథకాల వివరాలను అందరికీ అర్థమయ్యేలా వీడియోను చిత్రీకరించి గ్రామంలో ప్రదర్శించాలని, అలాగే పత్రికల్లో, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా పంచాయతీ అధికారి టి. కొండలరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా.ఎస్.మన్మధరావు, డ్వామా, డీఆర్డిఏ పీడీలు కె.రామచంద్రరావు, జిల్లా మత్స్య శాఖాధికారి టి.సంతోష్ కుమార్, ఏపీఎంఐపి వి. రాధాకృష్ణ, జిల్లా స్థాయి అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల రెడ్డి యాత్రను విజయవంతం చేయాలి

### పార్వతీపురం, కొమరాడ మండలాల్లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పార్వతీపురం/ కొమరాడ (మేజర్ న్యూస్) :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జి బత్తిన మోహన్ రావు, జిల్లా కార్యాలయ ఇన్చార్జ్ కోలా కిరణ్ కుమార్, పార్వతీపురం మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం, కొమరాడ మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు డంగభద్ర, కోనవలస, నందాపురం, తమ్మన్నదొర వలస, పెద్దమరికి, చినమరికి కాలనీ తదితర గ్రామాల్లో పర్యటించి త్వరలో జిల్లాలో తమ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి బచావో సంగ్రామ్ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈనెల 17న ఆమె జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలకు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తొలగించిందన్నారు. దీంతో పేదలు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. పేదల కోసం నిత్యం పోరాటం చేసే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉపాధి హామీ చట్టాన్ని రక్షించేందుకు రాష్ట్రంలో ఎంజి నరేగా బచావో సంగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్.సి.డి సర్వే లక్ష్యాలను చేరుకోవాలి

### దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్



**పార్వతీపురం రూరల్, మార్చి4 (మేజర్ న్యూస్) :** నిర్దేశిత లక్ష్యాలే ధ్యేయంగా అసంక్రమిత వ్యాధుల సర్వే చేపట్టాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. క్రిష్ణపల్లి లో హెల్త్ వెల్నెస్ కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీరోజు ఓపి లో ఆరోగ్య తనిఖీల నిర్వహణ, పరీక్షలు, చికిత్సా వివరాలపై రికార్డుల్లో పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సి.డి 4.0 సర్వే పై వైద్య సిబ్బందిని ఆరా తీసి ఆన్లైన్ నమోదు నివేదికలు పరిశీలించారు. ఏమేరకు నిర్ణీత లక్ష్యాలను చేరుకున్నారో పరిశీలించారు. ఎంత మందిని బిపి, షుగరు లక్షణాలతో ఉన్నవారిని గుర్తించారు, అలాగే క్యాన్సర్ అనుమానిత లక్షణాలను ఎంతమందిలో గుర్తించారు వివరాలపై పరిశీలించారు. క్యాన్సర్ లక్షణాలను సత్వరమే గుర్తించడంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతీ నెలా సంచార చికిత్స శిబిరంలో దీర్ఘకాలిక రోగులకు పరీక్షలు జరిపి, మందులు వినియోగిస్తున్న తీరు,ఆరోగ్యశీపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఆర్.బి.ఎస్.కె సర్వేలో అంగన్వాడీ,స్కూలు పిల్లలకు స్క్రీనింగ్ పూర్తి చేసి 4డి లక్షణాలను గుర్తించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలో మందులు,వైద్య పరీక్షల లభ్యత, పరిశుభ్రతపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ టి. శిరీష, వైద్య సిబ్బంది ఉన్నారు.

## గిరిజనుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలి : ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్



**సీతంపేట మార్చి 4 (మేజర్ న్యూస్) :** గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. బుధవారం ఆయన సీతంపేట ఐటిడిఏ పరిధిలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల గిరిజన సంఘాల ప్రతినిధులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మరియు ఆశ్రమ పాఠశాలల్లో ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గిరిజనుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని, ఐటిడిఏ ద్వారా పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఇప్పటికే ఐటీడీఏ ద్వారా గిరిజనులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం

### – తోటపల్లి దేవస్థానం ఈవో బండ్లమూడి శ్రీనివాస్ – సంప్రోక్షణ,పూజలు నిర్వహించిన అర్చకులు వి.వి.అప్పలచార్యులు





**గరుగుబిల్లి, మార్చి 4 (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయముతో పాటు శ్రీకోదండరామ ఆలయంలో బుధవారం ఉదయం సంప్రోక్షణ కార్యక్రమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మంగళ వారం ఉదయం 10 గంటలకు మూసివేసిన శ్రీవెంకటేశ్వరస్వామి మరియు కోదండరామస్వామి ఆలయాలను బుధవారం ఉదయం తెరిచిన అనంతరం శ్రీవెంకటేశ్వ రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి.వి. ఆచార్యులు సంప్రోక్షణ కార్య క్రమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు సర్వదర్శనం కార్యక్రమంకు అనుమతించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఉదయం గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమాల అనంతరం ఉదయం 9 గంటల నుండి సంప్రో క్షణ అనంతరం భక్తులకు యధా విధిగా సర్వదర్శనం కార్యక్రమంకు అనుమతించామని ఈవో బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.

# విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ అవసరం : ఎస్ఐ గణేష్



**నెల్లిమర్ల, మార్చి 4 (మేజర్ న్యూస్) :** విద్యార్థునుకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ చాలా అవసరమని, ఇది కేవలం శారీరక రక్షణకే కాకుండా, మానసిక ధైర్యాన్ని కూడా పెంచుతుందని ఎస్ఐ బి.గణేష్ వెల్లడించారు. మండలంలో సతివాడ ఆదర్శ పాఠశాలలో బుధవారం మహిళ సాధికార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థునులకు కరాటీలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వ్యక్తిగత భద్రత అనుకోని ప్రమాదాలు లేదా వేధింపులు ఎదురైనప్పుడు తమను తాము రక్షించుకోవడానికి శిక్షణ ఉపయోగపడుతుందని చెప్పారు. సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకున్న విద్యార్థునులు ధైర్యంగా, నిర్భయంగా ప్రవర్తిస్తారని తెలిపారు. అలాగే శారీరక దృఢత్వం దీంతో శరీరం ఫిట్‌గా ఉండడంతో పాటు ఆరోగ్యం మెరుగవుతుందని చెప్పారు. విద్యార్థుల భద్రత, ఆత్మవిశ్వాసం కోసం సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ చాలా అవసరమని చెప్పారు.

# గజరాయునివలస జెడ్పీ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ విరాళం



**బాడంగి, మార్చి 4 (మేజర్ న్యూస్) :** మండలంలోని గజరాయునివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన దాతలు రెడ్డి నాగేశ్వరరావు, రెడ్డి రాంబాబు విలువైన కంప్యూటర్‌ను బుధవారం విరాళంగా అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించడం గ్రామంలో ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎం. సత్తిబాబు, వైస్ సర్పంచ్ కామి నాయుడు, గుణుపూరు కృష్ణ, పాఠశాల నిర్వహణ సంఘం (ఎస్ఎంసీ) చైర్మన్ ఎన్. శాంతి, వైస్ చైర్మన్ ఎం.మహేష్,ప్రధానోపాధ్యాయులు వై. రాము, ఉపాధ్యాయ సిబ్బంది హాజరై దాతలను అభినందించారు. మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ-2) ఎం. రాజేశ్వరి సమక్షంలో దాతల చేతుల మీదుగా కంప్యూటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం ద్వారా వారి ప్రతిభ మరింత మెరుగుపడుతుందని పలువురు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న దాతల సేవాభావాన్ని సభలో పలువురు కొనియాడారు.

# మహిళలు ఆత్మ రక్షణ, చుట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : సిఐ నారాయణరావు



**బొబ్బిలి, మార్చి 04 (మేజర్ న్యూస్) :** మహిళలు ఆత్మ రక్షణ, చుట్టాలు, హక్కులు పై అవగాహన కలిగి ఉండాలని బొబ్బిలి పట్టణ సిఐ కె.నారాయణ రావు తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి పట్టణంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా బొబ్బిలి టౌన్‌లో గల గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో సెల్ఫ్ డిఫెన్స్‌కి సంబంధించి టెక్నిక్స్‌ని, ఆత్మరక్షణ, చట్టాలు,హక్కులపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిలుకు బొబ్బిలి టౌన్ సిఐ కె.నారాయణరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 286 విద్యార్థిలు, బోధన సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# డిగ్రీ పరీక్షలో ఉత్తమ ఫలితాలు : ప్రిన్సిపాల్ కందుల రేఖ




**నెల్లిమర్ల, మార్చి 4 (మేజర్ న్యూస్) :** నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ కందుల రేఖ తెలిపారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం మంగళవారం విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు తెలిపారు. ఐదో సెమిస్టర్ లో బిఎ హిస్టరీ 84శాతం, బీకాం 80శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. బిఎస్సీ కెమిస్ట్రీ శతశాతం, బీ.ఎస్సీ జువాలజీ 73.3 శాతం, బోటనీ మైనర్ 100శాతం, భౌతిశాస్త్రం మైనర్‌లో 100 శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. అంతేకాకుండా హిస్టరీ, పాలిటిక్స్ ఎకనామిక్స్, మైనర్స్ 100 శాతం ఫలితాలు సాధించారు.

కాగా వై.బుచ్చమ్మ కెమిస్ట్రీలో 8.8 ఎస్ జి.పి ఏ, బద్రి కృష్ణవేణి 9.23 ఎస్.జి.పి.ఏ జువాలజీ , ఎరకమ్మ 8.38 హిస్టరీ, దేవ కుమారి 8.85 ఎస్. జి.పి. ఎ.బీకాం సంపాదించడం విశేషం. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అధ్యపకులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె.రేఖ అభినందించారు. కళాశాలకు వీలైనంత త్వరగా కళాశాలలో సదుపాయాలు కల్పించి, వచ్చే ఏడాది కూడా ఉత్తమ ఫలితాలను సాదించడానికి విద్యార్థులను తీర్చిదిద్దరమే మా లక్ష్యమని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఆరోగ్యం-పోషణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం



**బాడంగి, మార్చి 4 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం మహిళా సమాఖ్యలో బుధవారం ఆరోగ్యం-పోషణ అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం ఏ.రత్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణలో హెల్త్ సబ్ కమిటీల సభ్యులకు ఎఫ్ఎన్‌హెచ్ డబ్ల్యూ కార్యక్రమాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆరోగ్యం-పోషణలో అత్యంత కీలకమైన మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కాలపరిమితిలో ఉన్న గర్భిణీలు, బాలింతలు, శిశువులు మరియు కుటుంబ సభ్యులకు సరైన ఆహారపు అలవాట్లు, పోషకాహార వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. అలవాట్లలో సానుకూల మార్పులు తీసుకురావడం ద్వారా సమాజ ఆరోగ్య స్థితిని మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. వీఓ సమావేశాల్లో ఆరోగ్యం-పోషణ అంశాలను ప్రధానంగా చర్చించి, ప్రతి సభ్యునికి స్పష్టమైన అవగాహన కల్పించే దిశగా సబ్ కమిటీలు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సబ్ కమిటీ సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీలు) తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదం కోసమే అధ్యక్షుడు ట్రంప్ యుద్ధాలను ప్రోత్సహిస్తున్నారు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని




**బొబ్బిలి, మార్చి 04 (మేజర్ న్యూస్) :** అమెరికా సామ్రాజ్యవాదం కోసమే యుద్దాలను అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రోత్సాహస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం, యుద్దానికి వ్యతిరేకంగా గంటి ప్రసాదం భవనం నుంచి యాదవవీధి జంక్షన్ వరకు ర్యాలీ చేసి మానవహారం చేసి నిరసన తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ యుద్ధంతో ప్రపంచంలో అశాంతి నెలకొందని, యుద్ధం ఆపాలని డిమాండ్ చేశారు. యుద్ధంతో ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని విమర్శించారు. అమెరికా లాభం కోసమే యుద్ధాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. యుద్ధంపై మోడీ స్పందించాలన్నారు. భారత్ దేశంపై అమెరికా టారిఫ్ వేస్తున్న మోడీ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, వి.లక్ష్మి, కె.సురేష్, జగన్మోహన్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో విజయవాడకు సమగ్రశిక్షా సిబ్బంది



**నెల్లిమర్ల, మార్చి 4 (మేజర్ న్యూస్) :** ఈనెల 6న నిర్వహించనున్న సమగ్రశిక్షా ఉద్యోగులు చలో విజయవాడ కార్యక్రమానికి నెల్లిమర్ల ఎంఆర్సీ సిబ్బంది సిద్ధమయ్యారు. ఈ మేరకు బుధవారం మండల విద్యాశాఖాధికారి యుఎస్ఎన్ మూర్తికి మాస్ లీవ్ మంజూరు కోసం లెటర్ అందజేశారు. ఈ సందర్భంగా స్టేట్ జేఏసీ సభ్యులు ఆరికతోట రామకృష్ణ మాట్లాడుతూ సమగ్రశిక్షలో పని చేస్తున్న 18 విభాగాల ఉద్యోగులకు గత 7 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదన్నారు. అలాగే గత ప్రభుత్వం ఎంటిఎస్ ఇస్తామని హామీ ఇచ్చి కాలయాపన చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమగ్రశిక్ష ఉద్యోగులకు ఎంటిఎస్ ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకూ నెరవేర్చలేదని తెలిపారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చలో విజయవాడ కార్యక్రమానికి సమగ్రశిక్షా ఉద్యోగులు పెద్ద ఎత్తున విజయవాడకు వెళ్లనున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎల్డిఎ ఎన్. భారతి, ఎంఐఎస్ ఎం.ప్రశాంతి, మెస్సెంజర్ గోవిందమ్మ పాల్గొన్నారు.

# షటిల్ బ్యాడ్మింటన్‌లో నెల్లిమర్ల క్రీడాకారుడు ప్రతిభ



**నెల్లిమర్ల, మార్చి 4 (మేజర్ న్యూస్) :** షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో నెల్లిమర్ల క్రీడాకారుడు ప్రతిభ కనబర్చారు. బుధవారం విజయనగరం డిఎస్ఎ ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజులు పాటు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలలో నెల్లిమర్లకి చెందిన క్రీడాకారుడు పోలిపల్లి పైడిరాజు విజయకేతనం ఎగురవేశారు. 50 సంవత్సరాల ప్లెస్ విభాగంలో సింగిల్స్ లో మంచి ఆటతీరుని కనబరిచి రన్నర్‌గా నిలిచారు. అలానే డబుల్స్ విభాగంలో కాకినాడకి చెందిన కె.వి.సత్యన్నారాయణతో కలిసి పోటీ పడి విజేతగా నిలిచారు. ఈ నెల 18 నుంచి 25 వరకు ఆల్ ఇండియా మాస్టర్స్ నేషనల్ టోర్నమెంట్ గోవాలో నిర్వహించనున్న టోర్నమెంట్ కి వీరిని రాష్ట్ర అసోసియేషన్ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పైడిరాజుని నెల్లిమర్ల షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అభినందించింది. జాతీయ స్థాయిలో కూడా విన్నర్ గా నిలిచి నెల్లిమర్ల ఖ్యాతిని ఇనుమడింప చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఎం.కె.లక్ష్మణరావు, కోశాధికారి శేఖర్, కోట్ల రంగారావు, రామారావు, సురేష్ పాల్గొన్నారు.

## మండల స్థాయి విజ్ఞాన వారోత్సవాల పోటీలు



**నెల్లిమర్ల, మార్చి 4 (మేజర్ న్యూస్) :** నెల్లిమర్ల ఎమ్మార్సీ కార్యాలయంలో బుధవారం విజ్ఞాన వారోత్సవాల పోటీలు నిర్వహించారు. ఎంఈఓ యుఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు 6,7,8 తరగతుల విద్యార్థులకు విజ్ఞాన వారోత్సవాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో నిలిచిన విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.

## బొంతలకోటికి ఉగాది సాహిత్య రత్న పురస్కారం

### ప్రాచీన కళలను, కళాకారులను గుర్తించడం ఆనందంగా ఉంది : డాక్టర్ బొంతల కోటి



**బొబ్బిలి, మార్చి 04 (మేజర్ న్యూస్) :** ఈనెల 8వ తేదీన శ్రీకాకుళం జిల్లా పౌర గ్రంథాలయంలో "మణిపాత్రుని క్రియేటివ్ అకాడమి వారు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల్లో భాగంగా బొబ్బిలి మండలం కోమటి పల్లి గ్రామానికి చెందిన తూర్పు భాగవతం కళాకారులు డాక్టర్ బొంతలకోటి శంకర రావు భాగవతార్‌కు ఉగాది సాహిత్య రత్న పురస్కారం నకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మణిపాత్రుని క్రియేటివ్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమణిపాత్రుని నాగేశ్వరరావు ఆహ్వానాన్ని పంపినట్లు శంకర రావు తెలిపారు. ఈ సందర్భంగా శంకర రావు మాట్లాడుతూ ప్రాచీన కళలను, కళాకారులను గుర్తించి, ప్రోత్సాహిస్తున్న మణిపాత్రుని క్రియేటివ్ అకాడమి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అరకులో మాజీ సీఎం వైఎస్ జగన్ సందడి..

### జననేత జగన్‌కు ఘన స్వాగతం పలికిన జిల్లా వైసీపీ నేతలు



**విజయనగరం టౌన్, మార్చ్ 4 (మేజర్ న్యూస్) :** వైఎస్సార్ సీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాకతో అరకు లోయలో సందడి నెల కొంది. బుధవారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం కుమారుడి వివాహ వేడుకకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ ఛైర్పర్సన్, భీమిలి నియోజవర్గ ఇంచార్జి మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) నేతృత్వంలో జిల్లా వైసీపీ నేతలు వైఎస్ జగన్ కు ఘన స్వాగతం పలికారు. రవ్వలగూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఎమ్మెల్యే మత్స్యలింగం కుమారుడి వివాహ వేడుకలో వైఎస్ జగన్ ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డితో పాటు మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, జడ్పీ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనువాసరావు, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే జోగారావు, పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రస్తుత ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తమ అభిమాన జననేత జగనన్నను చూసేందుకు పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో అరకు ప్రాంతంలో కోలాహలం నెలకొంది.

### సిసి కెమెరా అందించిన ఎల్‌కెఎస్ పురం సర్పంచ్‌ని సన్మానించిన ఎస్ఐ



**లక్క వరపు కోట మార్చి 4 (మేజర్ న్యూస్) :** మండలం లోని ఎల్ కోట సీతారాం పురం గ్రామం లో నిఘా కోసం ఉపయోగ పడే సి సి కెమెరాను గ్రామ సర్పంచ్ తూర్పటి సోంబాబు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ కి బుధవారం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ని ఎస్ ఐ నవీన్ పడాల్ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కార్యకర్తలే వైకాపా బలం : మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ

**భోగాపురం, మార్చి 4 (మేజర్ న్యూస్) :** వైఎస్సార్సీపీకి కార్యకర్తలే ప్రధాన బలమని, కూటమి ప్రభుత్వ విధివిధానాలు నచ్చక పోవడంతో వారికి ఓట్లేసిన ప్రజలు సైతం జగనన్న పాలనను తిరిగి కోరుకుంటున్నారని నెల్లిమర్ల నియోజకవర్గ వైకాపా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బైరెడ్డిపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు సూచనల మేరకు గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీల నియామకాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా భోగాపురంలో రైతులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఐటీ పార్కుల పేరుతో భూములు లాక్కొని ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పడాల భాను ప్రకాష్, బైరెడ్డి



ఎర్రప్పలనారాయణ, బైరెడ్డి రాజు, శీరపు గుర్నాథ్ రెడ్డి, కొల్లి రామ్మూర్తి, గురునాథ్ రావు, దాట్ల శ్రీనివాసరాజు, అప్పరభుక్త పైడినాయుడు, కొండపు లక్ష్మణ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొప్పుల వెలమల అభివృద్ధికి 8 కీలక తీర్మానాలు

**బాడంగి, మార్చి 4, మేజర్ న్యూస్ :** కొప్పుల వెలమ సామాజిక వర్గ అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు బాడంగి మండలం కోడూరు గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు చర్వాణి ద్వారా బాడంగి సూర్య ప్రతినిధికి తెలిపారు. విజయవాడలోని బీసీ భవన్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రెండో కార్యవర్గ సమావేశంలో ఎనిమిది ముఖ్య తీర్మానాలు ఆమోదించామని వెల్లడించారు. కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి. కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో కొప్పుల వెలమ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం ఒక ఎకరం స్థలాన్ని కేటాయించాలని తీర్మానించారు. టీటీడీ నిర్ణయించిన ధర చెల్లించేందుకు సమాజం సిద్ధంగా ఉందని తెలిపారు.కార్పొరేషన్ కార్యకలాపాల కోసం ప్రత్యేక నిధులు



కేటాయించాలని, సామాజిక వర్గం అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో కమ్యూనిటీ భవనాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఆర్సీ, జెడ్పీ, ఎంపీపీ సమావేశాలకు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని, ప్రభుత్వ శిలా ఫలకాలపై వారి పేర్లు ముద్రించాలని నిర్ణయించారు. విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలు కల్పించడంతో పాటు యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించాలని తీర్మానించారు. చైర్మన్, డైరెక్టర్లు తిరుమల దర్శనానికి వెళ్లినప్పుడు ఇంటిపేరు నిబంధనతో సంబంధం లేకుండా వారితో పాటు 1+5 మంది బంధుమిత్రులకు దర్శనం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఆదరణ-3' పథకంలో చైర్మన్, డైరెక్టర్లను భాగస్వాములుగా చేర్చాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ఉమాదేవి, ఇతర డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొనట్లు తెలిపారు.

# గ్రామ కమిటీల డిజిటలైజేషన్ పూర్తిచేయాలి

### – వైకాపా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ

**భోగాపురం, మార్చి 4 (మేజర్ న్యూస్) :** గ్రామ కమిటీల డిజిటలైజేషన్ ను మండలంలో త్వరితగతిన పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు సూచించారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలను పార్టీ కేంద్ర కార్యాలయంతో అనుసంధానం చేసే ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ భవిష్యత్తు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు ఈ గ్రామ కమిటీ ద్వారానే ముందుకు వెళ్లాలని సూచించారు. ఉత్సాహంగా పనిచేసే వారిలో రామచంద్ర పేట గ్రామానికి చెందిన యువ నాయకులు దుక్క రమణ, సుగ్గు గురువులు, ముడసర్ల శ్రీను, ఇప్పిలి గోవింద, నుడగల రమణ నీలాటి రాంబాబు ఇంకా పలువురు ఉండడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సుగ్గు రాము, దుక్క అప్పన్న, లక్ష్మణ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బలమైన నాయకత్వం వైకాపాదే.. గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### – వైఎస్సార్సీపీ కార్యకర్తలకు బడ్డుకొండ పిలుపు



**భోగాపురం, మార్చి 4 (మేజర్ న్యూస్) :** 2029లో ఒక బలమైన నాయకత్వంగా వైకాపా పార్టీ విజయం సాధించేందుకు సిద్ధంగా ఉందని, ఇప్పటికే ప్రజలు కూటమి వైఫల్యాలను ఎత్తిచూపడం అందరూ గమనిస్తున్నారని నెల్లిమర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని ముక్కాం గ్రామంలో మన కుటుంబం – మన కార్యకర్త కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ కమిటీలను నియమించారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ తానెప్పుడు ప్రజలకి అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తామంతా మీకు అండగా ఉంటామన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా గ్రామాన్ని కనిపెట్టుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచ్ ప్రతినిధి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసుపల్లి రెయ్యడును అభినందించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ వాసుపల్లి ఎర్రమ్మ, వైస్ సర్పంచ్ మైలపల్లి మసీను, చోడిపిల్లిపేట సొసైటీ ప్రెసిడెంట్ చోడిపిల్లి నరసింహులు, కొంగవానిపాలెం అప్పలనర్సి తదితర నాయకులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ సీఎం



**అరకులోయ, మార్చి 4, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన గిరిజన వధూవరులను బుధవారం ఆశీర్వదించారు. అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం రెండో కుమారుడు రేగం. చాణక్య వివాహ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి హాజరై ఆశీస్సులు అందజేశారు. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం. చాణక్య వెడ్స్ అశ్వినిల వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ మహానగరం నుంచి హెలికాప్టర్లో అరకులోయ నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నారు. హెలికాప్టర్ లో ఇక్కడికి విచ్చేసిన ఆయన మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన తురాయిగుడ-కరాయిగుడ గ్రామాలకు చేరువలో ఉన్న హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన తాంగులగుడ గ్రామంలోని రాధాకృష్ణ ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన వివాహ వేదిక వద్దకు చేరారు. హెలిప్యాడ్ నుంచి మంది మార్బలంతో, వందలాది వాహనాలతో వివాహ వేదిక వద్దకు విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేతకు ఎమ్మెల్యే దంపతులు పూలబొక్కేలు అందజేసి కాళ్లకు మొక్కి సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తనయుడి వివాహ వేదిక వద్దకు చేరుకున్న వెంటనే వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి ప్రజలకు అభివాదం చేసి వెనువెంటనే తిరుగు ముఖం పట్టారు. వివాహ వేదిక నుంచి సుమారు కిలోమీటర్ల దూరంలో ఉన్న హెలిప్యాడ్ వద్దకు గిరిజనులు నినాదాలతో మాజీ ముఖ్యమంత్రిని సాగనంపారు.

# ప్రాచీన భారతదేశం కళలకు పుట్టినిల్లు

**– నిరుద్యోగ యువకులు పారిశ్రామికులుగా ఎదగాలి**
**– ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర రావు – వేడుకగా ప్రారంభమైన పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్ కమ్ ట్రేడ్ ఫెయిర్ -- 2026 – దేశంలో ఎంఎస్ఎంఈలు పథకం మంజూరులో ఏపీ 4 వ స్థానంలో ఉంది**



అనకాపల్లి, మార్చి 4, మేజర్ న్యూస్: ప్రాచీన, మధ్యయుగ, ఆధునిక భారతదేశంలో చేతి వృత్తులు ద్వారా తయారు చేసేన ఎన్నో వస్తువులను ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతుల అయ్యేవని, భారతదేశ గత చరిత్ర ఎంతో ఘనమైందని, వాటిని వెలికితీసే వ్యక్తి మన ప్రధాని నరేంద్రమోడీ అని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర రావు అన్నారు. అనకాపల్లి పట్టణంలోని గుండాల జంక్షన్ వద్దగల ఎస్ అర్ శంకరన్ మీటింగ్ హాల్లో బుధవారం భారత ప్రభుత్వం ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ విశాఖపట్నం కార్యాలయం ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్ కమ్ ట్రేడ్ ఫెయిర్ -- 2026 కార్యక్రమం వేడుకగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర రావు హాజరై మాట్లాడారు. ప్రపంచ ప్రసిద్ధి మన సంపద అని, 17వ శతాబ్దంలో మొఘల్ పరిపాలనలో ప్రపంచానికి ఎక్కువ ఎగుమతులు చేసిన దేశం మనదన్నారు. శాతవాహన, కాకతీయ రాజ్యాలలో మచిలీపట్నం, మోటుపల్లి, విశాఖపట్నం, శ్రీకాకుళం, బర్మా, వెస్ట్ ఆసియా తదితర ప్రాంతాలకు ఎగుమతులు చేసేవారమని, అంతటి ఘన చరిత్రను మన ప్రధాని నరేంద్రమోడి వెలికితీస్తున్నారని, పీఎం విశ్వకర్మ పథకం ధ్వారా పురాతన హస్త కళలు, చేతి వృత్తిదారులకు తక్కువ వడ్డీకి రణం మంజూరు చేసి యువతకు ట్రైనింగ్ ఇచ్చి స్కిల్ డెవలప్ చేసి అవసరమైన పనిముట్లు, బ్యాంకు రుణాలు మంజూరు చేసి తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ కూడా ప్రస్తుతం ఎంఎస్ఎంఈలు నిర్వహిస్తున్నాయన్నారు. అనకాపల్లిలో పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు మద్దతుగా ఈ ప్రదర్శన నిర్వహించడం ప్రశంసనీయమని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా రాణించాలని కోరారు. ఆర్. సెంథిల్ కుమార్, జాయింట్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ డీఎఫ్ఓ, విశాఖపట్నం గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పీఎం విశ్వకర్మ పథకం పురోగతిని వివరించారు. అలాగే భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ ద్వారా శిల్పకారులకు అందిస్తున్న మార్కెటింగ్ మద్దతును వివరించారు. ఇప్పటివరకు రాజమండ్రీ, బాపట్ల, విశాఖపట్నం, అనకాపల్లి తదితర నాలుగు పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్లు నిర్వహించబడ్డాయని, ఇంకా తిరుపతి, మదనపల్లి, నరసరావుపేటలో మూడు ఎగ్జిబిషన్లు నిర్వహించడానికి ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సెప్టెంబర్ 17, 2023 సంవత్సరంలో ఈ పథకం ప్రారంభించారని, దేశ వ్యాప్తంగా 30 లక్షల మంది టార్గెట్ గా ప్రారంభమైన పథకానికి 2కోట్లు దరఖాస్తులు వచ్చాయని, ఒక్క ఏపీ నుంచే 20లక్షలు వచ్చాయని, వాటిలో 2.2 లక్షల మందికి మంజూరు అయి దేశంలోనే నాల్గవ స్థానంలో నిలిచామన్నారు. 2026 మార్చి 4 నుండి 6 వరకు మూడు రోజుల పాటు అనకాపల్లిలోని ఎస్.ఆర్. సంకరన్ మీటింగ్ కాంప్లెక్స్ వద్ద ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు నిర్వహించబడుతోందన్నారు. ఈ మూడు రోజుల ప్రదర్శనను పీఎం విశ్వకర్మ పథకం కింద నమోదైన శిల్పకారులకు మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నామని, ఈ ప్రదర్శనలో మొత్తం 60 స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ స్టాళ్లను పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారులకు ఉచితంగా అందజేశామని, ఈ ప్రదర్శనలో శిల్పకారులు తమ సంప్రదాయ కళలు, చేతిపనులు, ఇతర ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించడానికి మంచి వేదిక లభిస్తుందన్నారు. ఈ ప్రదర్శనలో శిల్పకారులకు మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధి మద్దతు, సంప్రదాయ కళల ప్రోత్సాహం, అలాగే బిజినెస్ నెట్‌వర్కింగ్ (బీ2బీ & బీ2సీ) అవకాశాలు కల్పించబడుతున్నాయని, ఈ కార్యక్రమం ద్వారా పీఎం విశ్వకర్మ బ్రాండ్‌ను బలోపేతం చేయడం, శిల్పకారుల ఉత్పత్తులకు కొత్త వినియోగదారులను అందించడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ ప్రదర్శనలో హ్యాండీక్రాఫ్ట్స్, కొండపల్లి బొమ్మలు, ఎటికొప్పాక చెక్క బొమ్మలు, బాంబూ బాస్కెట్రీ, మట్టి పాత్రలు, బ్రాస్‌వేర్, ఫర్నిచర్, ఇమిటేషన్ జ్యువెలరీ, సంప్రదాయ దుస్తులు తదితర అనేక శిల్పకళ ఉత్పత్తులు ప్రదర్శించబడుతున్నాయన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పీకేపీ ప్రసాద్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ "ఒక కుటుంబం -- ఒక పారిశ్రామిక వేత్త" అనే భావనను వివరించారు. అలాగే ఎంఎస్ఈ– సీడీపీ పథకం అనకాపల్లి జిల్లాలో చేపట్టనున్న పారిశ్రామిక ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. విజయానంద రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వయం ఉపాధి, పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహక పథకాల గురించి వివరించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె. సత్యనారాయణ ప్రత్యేక అతిథిగా మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ శిల్పకారులకు ఆర్థిక అవగాహన చాలా అవసరమని తెలిపారు. అలాగే సిబిల్ స్కోర్ ప్రాముఖ్యతను వివరించి, పీఎం విశ్వకర్మ శిల్పకారులకు రుణ సదుపాయాల కల్పనలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదనంగా ముద్ర పీఎంఈజీపి పథకాల గురించి కూడా వివరించారు. అనకాపల్లి స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గోవిందరావు ప్రత్యేక అతిథిగా పాల్గొని పీఎం విశ్వకర్మ శిల్పకారులకు నైపుణ్య శిక్షణ ఎంత ముఖ్యమో వివరించారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర్ గౌరవ అతిథిగా పాల్గొని గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, ముఖ్యంగా శిల్పకారులు, చిన్న పారిశ్రామిక వేత్తలకు ఉపయోగపడే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చేత రిబ్బన్ కటింగ్ చేసి పీఎం విశ్వకర్మ ఎగ్జిబిషన్ కమ్ ట్రేడ్ ఫెయిర్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం అతిథులు, అధికారులు స్టాళ్లను సందర్శించి శిల్పకారులతో మాట్లాడి వారి పనితనాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం చివరగా శ్రీను అప్పికొండ, అసిస్టెంట్ డైరెక్టర్, ఈ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ గా వ్యవహరించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడంతో ముగిసింది.

# జననేత జగన్‌కు ఘన స్వాగతం



**అరకులోయ, మార్చి 4, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కు అరకులోయ గడ్డపై బుధవారం ఘన స్వాగతం లభించింది. అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం రెండో తనయుడు వివాహ వేడుకలకు హాజరయ్యేందుకు ఇక్కడికి విచ్చేసిన ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు సాదరంగా స్వాగతం పలికారు. ఓ పక్క గిరిజనులు, మరోవంక పార్టీ అగ్రనాయకులు హెలిప్యాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు. కిలోమీటరు దూరంలో ఉన్న హెలిప్యాడ్ నుంచి వివాహ వేదిక వరకు అమాయక గిరిజనులు సాంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో పూల బొక్కేలు, పూలమాలతో స్వాగతించారు. హెలికాప్టర్ రాగానే ఆదరాభిమానాలతో హెలిప్యాడ్ వద్దకు పరుగులు తీసిన గిరిజనం జై జగన్, జై జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఆహ్వానం పలికారు. వజ్రాలను పోలిన రంగు రాళ్లు లభ్యమైన గుట్ట కింది భాగంలోని హెలిప్యాడ్ మైదానం నుంచి అరకులోయ అంతట ఆయనకు స్వాగతం పలుకుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గిరిజనుల పక్షపాతి అయిన మాజీ ముఖ్యమంత్రి కి భారీ స్థాయిలో ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు అరకులోయకు చేరుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. జగన్ రాకతో ఇక్కడ పండుగ వాతావరణం నెలకొంది. జగన్ పర్యటనలో పలువురు మాజీ మంత్రివర్యులు, అరకు ఎంపీ, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ అగ్రనాయకులు, సీనియర్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా! వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకతో లోతేరు రోడ్డు మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పోలీసులు బందోబస్తు చేసినప్పటికీ ఊహించిన దానికంటే వివిధ ప్రాంతాల నుంచి జనం వివాహ వేడుకలకు వాహనాలతో తరలి రావడంతో ఈ మార్గంలో తీవ్ర రద్దీ ఏర్పడింది. దీంతో ప్రయాణికులు కొద్దిసేపు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడి ఇబ్బందులకు గురయ్యారు.

# జగన్ ను కలిసిన చిన్నారావు



**అరకులోయ, మార్చి 4, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, సంక్షేమ సారథి, గిరిజన పక్షపాతి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ను రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి. చిన్నారావు మర్యాదపూర్వకంగా కలిశారు. అరకులోయ ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం రెండో కుమారుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం. చాణక్య వివాహ వేడుకలలో పాల్గొన్న జగన్ ను హెలిప్యాడ్ వద్ద కలిసి స్వాగతం పలికారు. దీంతో పాంగి చిన్నారావును పార్టీ అధినేత జగన్ ఆప్యాయతతో పలకరించి ఆలింగనం చేసుకున్నారు. అంతటితో ఆగక ఈ ప్రాంతంలోని పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలు చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి. చిన్నారావు విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే తనయుడి వివాహ వేడుకల్లో పాల్గొని ఇచ్చిన మాటను తమ అధినేత నిలబెట్టుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వివాహ వేడుకలకు హాజరై అందర్నీ ఆశ్చర్యపరిచి, పలువురి సందేహాలను పటాపంచలు చేసినట్టు ఆయన చెప్పారు. మాట తప్పడని మరోసారి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరూపించుకున్నారని చిన్నారావు పేర్కొన్నారు.

## జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ పై అవగాహన



**ఆనందపురం, మార్చి 4, మేజర్‌న్యూస్:** మండలంలోని నీళ్లకుండీలలో గల శ్రీ సాయి స్వామి వివేకానంద పాఠశాలలో బుధవారం జాతీయ భద్రత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు మాట్లాడుతూ, విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం వంటి అలవాట్లు ప్రాణాలను కాపాడుతాయని తెలిపారు. చిన్నప్పటి నుంచే భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం భద్రతపై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## నర్సింగిబిల్లి జెడ్పీ హై స్కూల్‌లో స్వీయరక్షణపై శిక్షణ



**కశింకోట(అనకాపల్లి), మార్చి 4, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం. శ్రావణి పర్యవేక్షణలో కశింకోట సిఐ ఏ. స్వామి నాయుడు ఆధ్వర్యంలో నర్సింగిబిల్లి జెడ్పీ హై స్కూల్‌లో స్వీయరక్షణపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. విద్యార్థినులకు ప్రాథమిక స్వీయరక్షణ పద్ధతులు, అప్రమత్తత, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని శిక్షణను ఆసక్తిగా స్వీకరించారు. మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించబడతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నీలిమ, సిఐ సతీష్, ఎస్ఐ లక్ష్మణరావు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి భాగస్వామ్యంతో ముందుకు సాగుదాం..

### - యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య..



**నరసన్నపేట, మార్చి 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం జలుమూరు మండలం నరసన్నపేట మండలం నరసన్నపేట పట్టణం ముఖ్య నాయకులతో పార్టీ గ్రామ కమిటీలు, మండల కమిటీలు డిజిటలైజేషన్ పై యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అధ్యక్షతన సమావేశం జరిగింది. సభ్యత్వ డిజిటలైజేషన్ ప్రక్రియపై చర్చ నిర్వహించారు. పార్టీ కార్యక్రమంలో అందరూ చురుగ్గా పాల్గొనాలని, 2029 ఎన్నికల్లో వైయస్సార్సీపి విజయ దుందుభిలో భాగస్వాములు అవ్వాలని కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలిపిచ్చిన, ఆదేశించిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ అభివృద్ధిలో అందరి భాగస్వామ్యంతో ముందుకు సాగుదామని చైతన్య పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో జలుమూరు , నరసన్నపేట , నరసన్నపేట పట్టణం మండల నాయకులు , క్లస్టర్ కో ఆర్డినేటర్లు, సర్పంచ్లు , ఎంపీటీసీలు, లు, పట్టణ వార్డు సభ్యులు, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యపై అసెంబ్లీలో చర్చలో పాల్గొనగా ప్రభుత్వం విప్ గణబాబు



**గోపాలపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్:** అసెంబ్లీలో సింహాచలం దేవస్థానం పరిధిలోని పంచ గ్రామాల (వ్యాపగుంట, చీమలాపల్లి, వెంకటాపురం, పురుషోత్తపురం, అడవివరం) భూ సమస్యపై జరిగిన చర్చలో పాల్గొన ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) దశాబ్దాలుగా నలుగుతున్న ఈ సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం చూపి, రైతులకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చారిత్రక ఆధారాలు స్పష్టంగా ఉన్నా రైతులకు అన్యాయం ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ,ఈ ఐదు గ్రామాలు చరిత్రలో విజయనగరం ఇనాం ఎస్టేట్‌లుగా ఉన్నాయని గణంకాలతో వివరించారు: 1903: ఐసిఎస్ గిల్మెన్ సర్వేలోనే వీటిని ఇనాం ఎస్టేట్‌లుగా గుర్తించారు. 1948: ఆంధ్ర ఎస్టేట్ ఎబాలిషన్ యాక్ట్ ప్రకారం ఈ భూములపై రైతులకు, వారి వారసులకు పూర్తి హక్కులు సంక్రమించాలి. 1952: గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఇవి ఇనాం ఎస్టేట్‌లేనని ప్రభుత్వం ధృవీకరించింది. టిగేషన్ల వల్ల పెరుగుతున్న జాప్యం 1951లో విజయనగరం ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులు, 1952 నాటి గెజిట్ రికార్డులు రైతుల పక్షాన ఉన్నప్పటికీ, మధ్యలో వచ్చిన కొన్ని మెమోలు మరియు 1977 నాటి రెవెన్యూ ఉత్తర్వుల వల్ల ఈ వ్యవహారం న్యాయపరమైన చిక్కుల్లో పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవస్థానం భూములుగా వీటిని పరిగణించడం వల్ల వేలాది మంది రైతులు తమ భూములపై హక్కులు కోల్పోయి, రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే గణబాబు ప్రధాన డిమాండ్లు,పరిష్కార మార్గాలు: రికార్డుల పరిశీలన: 1953 ట్రిబ్యునల్ ఆర్డర్, 1950/52 గెజిట్ నోటిఫికేషన్లు మరియు ఎస్సార్ నెం. 3549 రికార్డులను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించాలి. కోర్టులో బలమైన వాదన:ఈ సమస్యపై హైకోర్టులో దాఖలైన రిట్ పిటిషన్లలో జిల్లా కలెక్టర్‌ను 6వ రెస్పాండెంట్‌గా చేర్చి, ప్రభుత్వం తరపున స్పష్టమైన కౌంటర్ దాఖలు చేయాలి. కాలపరిమితి: అనవసర న్యాయపరమైన జాప్యాన్ని నివారించి, రైతులకు త్వరితగతిన న్యాయం చేయాలి. "దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ సమస్య కేవలం సాంకేతిక కారణాల వల్ల ఆగిపోకూడదని, ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి పంచగ్రామాల ప్రజల కల సాకారం చేయాలని"గణబాబు కోరారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ బెస్ట్ ఫిజిక్ చాంపియన్స్గా ముని కృష్ణ

**- చాంపియన్ ఆఫ్ ది చాంపియన్స్గా గా కన్నూరు యూనివర్సిటీ క్రీడాకారుడు - ఓవరాల్ చాంపియన్ గా మాంగళూరు, కన్నూరు యూనివర్సిటీలు - 115 యూనివర్సిటీల నుంచి హాజరైన 509 మంది క్రీడాకారులు - వి సి ప్రొఫెసర్ రాజశేఖర్, సెంచూరియన్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జీ ఎస్ ఎన్ రాజు**







**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వేదికగా ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బెస్ట్ ఫిజిక్ చాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ పోటీలను నిర్వహించారు. చాంపియన్ ఆఫ్ ది చాంపియన్ గా కన్నూరు యూనివర్సిటీ నిలచింది. ఏయూ పూర్వ ఉపకులపతి, సెంచూరియన్ యూనివర్సిటీ చాన్సలర్ ఆచార్ జి.ఎస్.ఎన్ రాజులు, ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ సంయుక్తంగా కన్నూరు యూనివర్సిటీ క్రీడాకారుడు ముని కృష్ణకి చాంపియన్ ట్రోఫీని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం, సానుకూల దృక్పథం కలిగి ఉండటం ఎతో ప్రధానమన్నారు. నిరంరతం సాధన, క్రమశిక్షణ కలిగి ఉంటే విజయం సాధ్యమవుతుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరినీ అభినందించారు. ఏయూ క్రీడా సంచాలకులు ఆచార్య ఎన్. విజయ్ మోహన్ మాట్లాడుతూ ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించి ఏఐయూకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో సమన్వయం, సమిష్టి కృషితో కార్యక్రం విజయం అందిందన్నారు. న్యాయ నిర్ణేతలు, కోచ్లు, టీం మేనేజర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా విశ్వవిద్యాలకు అందించే అల్రౌండ్ చాంపియన్షిప్ విభాగంలో మెదటి స్థానాన్ని మేంగళూరు విశ్వవిద్యాలయం, కన్నూరు యూనివర్సిటీలు సంయుక్తంగా, రెండో స్థానాని తేజ్ బహుదూర్ సింఘ్ యూనివర్సిటీ, మూడవ స్థానాన్ని ముంబాయి యూనివర్సిటీ, సావిత్రభాయి పూలే విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా సాధించాయి. వీరికి ట్రోఫీలను ప్రధానం చేసి అభినందించారు. ఏఐయూ అబ్జర్వర్ డాక్టర్ కౌకబ్ అజీమ్, ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, క్రీడా విభాగాధిపతి ఆచార్య ఏ.పల్లవి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు,ఆచార్య జాలాది రవి, ఏయూ విశ్రాంత బాడిబిల్డింగ్ కోచ్ డాక్టర్ ఆర్.వి.ఎన్ రత్నాకర్, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.గురునాధ రావు, ఐ బి బి ఎఫ్ జడ్జి జోగా కిరణ్,సెక్రటరీ డాక్టర్ వై శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్శిటీల నుంచి 155 మంది జట్టు మేనేజర్స్, కోచ్ లు,509 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఎనిమిది విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలచిన వారికి పతకాలను అందించారు. అనంతరం ప్రధమ స్థానంలో నిచి బంగారు పతకాలు సాధించిన వారి నుంచి చాంపియన్ ఆఫ్ ది చాంపియన్ను ఎంపిక చేశారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ గా కన్నూర్ యూనివర్సిటీ మునికృష్ణ నిల్చారు. ఓవరల్ ఛాంపియన్ గా మంగుళూరు యూనివర్సి, కన్నూర్ యూనివర్సిటీ జాయింట్ విన్నర్స్ గా నిల్చారు. రెండడవ స్థానాన్ని తేజ్ బహూదుర్ యూనివర్సిటీ, మూడవ స్థానం సావిత్రి బాయి పూలే యూనివర్సిటి విజేతగా నిలిచారు. 60కిలోల విభాగంలలో గోల్డ్ మెడల్ కోయం బత్తూర్ భారతీయర్ యూనివర్సిటీ ఎం కారికేయన్, సిల్వర్ మెడల్ యూనివర్సిటీ ఆఫ్ ముంబాయి పి. ప్రసాద్, బ్రాంజ్ మెడల్ సాయిత్రి బాయి పూలే యూనివర్సిటీ జి. జయనితిన్ సాధించారు. 65కిలో ల విభాగంలో గోల్డ్ మెడల్ సావిత్రి బాయి పూలే యూనివర్సిటీ బి.పాండు రంగయువరాజ్. సిల్వర్ మెడల్ అన్నాయూనివర్సిటీ ఎం విఘ్నేష్. బ్రాంజ్ మెడల్ సత్య బాలాజీ ఆంధ్రాయూనివర్సిటి సాధించారు. 70 కిలోల విభాగంలో జాన్ పూర్ వీర్ బహదూర్ సింగ్ పూర్వాంచల్ విశ్వవిద్యాలయం గోల్డ్ మెడల్, అశిష్ కుమార్, సిల్వర్ మెడల్ మంగళూరు యూనివర్సిటీ ప్రధమ్, బ్రాంజ్ మెడల్ కువెంపు యూనివర్సిటీ జీఎం పి లోకేష్ నిల్చారు. 75 కిలోల విభాగంలో చెన్నై జెప్పియర్ యూనివర్సిటీ గొ ల్డ్ మెడల్ ఎం మణిశర్మ, సిల్వర్ మెడల్ అర్జున్ మంగళే సంజయ్ ఘేదవత్ యూనివర్సిటీ, బ్రాంజ్ మెడల్ కౌలాలంపూర్ శివాజీ యూనివర్సిటీ జె. మయర్ మరాత్ నిల్చారు. 80 కిలోలో విభాగంలో కన్నూర్ యూనివర్సిటీ గోల్డ్ మెడల్ ఎన్ఎం కృష్ణ, యూనివర్సిటీ ఆఫ్ ముంబాయి సిల్వర్ మెడల్ జి. గవరే, కేరళ విశ్వవి ద్యాలయం పి.యు వైశాఖ్ నిల్చారు. 85 కిలోల విభాగంలో వీర్ నర్మద్ సౌత్ గుజరాత్ యూనివర్సిటీ సూరత్ గోల్డ్ మెడల్ తివారీ సూరజ్, కన్నూర్ యూనివర్సిటీ సిల్వర్ మెడల్ ఎన్ అభయ్, యూనివర్సిటీ ఆ ఫ్ మద్రాస్ బ్రాంజ్ మెడల్ ఎం. తరుణ్ సాదించారు. 90 కిలోల విభాగంలో మంగుళూర్ యూనివర్సిటి గోల్డ్ మెడల్ కిషన్ శెట్టి. రాణి చెన్నమాంబ యూనివర్సిటీ సిల్వర్ మెడల్ మహ్మద్ షాకీబ్, ఆంధ్రాయూనివర్సిటీ బ్రాంజ్ మెడల్ వి. జగదీష్ నిల్చారు. 90 ప్లస్ విభాగంలో గురు గ్రామ్ యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సౌరవ్ వశిష్ట, వెస్ బెంగాల్ స్టేట్ యూనివర్సిటీ సిల్వర్ మెడల్ బి.షా. యూనివర్సిటీ ఆఫ్ కేరళ బ్రాంజ్ మెడల్ టి.కె.షనిష్ నిల్చారు.

# నేడు మూడు జోన్లలో తాగునీటికి అంతరాయం

**– జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు మురళీక్రిష్ణ**

**విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్:** జి.వి.యం.సి రైవాడ మంచినీటి సరఫరా పథకం ద్వారా నరవ నుండి టి.ఎస్.ఆర్. కు వచ్చు మంచి నీటి సరఫరా జరుగు ప్రధాన 1000 పిఎస్సి పైపులైను లక్ష్మి నగర్ మరియు జ్యోతి నగర్ గ్రీన్ బెల్ట్ లో రెండు చోట్ల లీకెజ్ ను అరికట్టుట కొరకు పైప్ లైన్ మరమ్మత్తులు నిమిత్తం గురువారం ఉదయం 09.00 నుండి సాయంత్రం 06:00 గంటల వరకు ఈస్ట్,వెస్ట్, పెందుర్తి జోన్ల (జోన్ 3, 5, 8 )పరిధిలలో పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు మంచినీటి సరఫరా నిర్వహణ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ బుధవారం ప్రకటనలో తెలియజేశారు. ఈస్ట్ జోన్ పరిధిలో గల డాక్టర్స్ కాలనీ, ఎ.పి.ఎస్.ఇ.బి. కాలనీ, ఎం.ఎం.టి.సి. కాలనీ, అంబేద్కర్ నగర్, ఇందిరాగాంధీ బొమ్మ లైన్, చైతన్య నగర్, కనకమ్మ టెంపుల్ ఏరియా, కెప్టెన్ లైన్స్ గాంధీ నగర్ ఏరియా, శారదా స్కూల్ లైన్, ఓల్డ్ కోపరేటివ్ బ్యాంకు లైన్, క్రాంతి నగర్, ఎన్.హెచ్-16 రోడ్డు ఏరియా, రామకృష్ణ నగర్, 80 ఫీట్ రోడ్ ఏరియా, ఎన్.జి.జి.ఓఎస్ కాలనీ, చిన్నూరు, మంగళ వీధి, లలిత నగర్ తదితర ప్రాంతాలు, వెస్ట్ జోన్ పరిధిలో గల మర్రిపాలెం, జ్యోతినగర్, మహారాణి వీధి, బాపూజీ నగర్, మాధవధార వుడా లేఅవుట్. మాధవధార, కళింగ నగర్, ఎన్.జి.జి.ఓ'స్ కాలనీ, పట్టాబి రెడ్డి తోట, సూర్య నగర్, సిద్ధార్థ నగర్, తుమ్మడిపాలెం, సుభాస్ నగర్, భవాని గార్డెన్, కరాస, మర్రిపాలెం వుడా లేఅవుట్, శాంతి నగర్, సంజీవయ్య నగర్, సాయి నగర్, హుస్సేన్ నగర్, మురళి నగర్, గాంధీ నగర్, మహత్ కాలనీ, రాజీవ నగర్, కళింగ నగర్, సింగరాయి మెట్ట, బర్మా కాలనీ, ఆర్.పి పేట, గవర కంచరపాలెం, దయానంధ నగర్, కస్తూరి నగర్-1, శాంతి నగర్-1,2, సంజీవయ్య నగర్ హిల్ ఏరియా, బాపూజీ నగర్-1,2, అంబేద్కర్ ఎస్టేట్, సురేష్ రామ్ నగర్, పెద్దకొత్తూరు హిల్ ఏరియా, డౌన్ ఏరియా, రాంజీ ఎస్టేట్ డౌన్ ఏరియా, తిక్కవానిపాలెం, కాలనీ, జయప్రకాష్ నగర్, కప్పరాడ-1,2, ఇందిరానగర్-4,5, మహాత్మాగాంధీ నగర్, జవహర్లాల్ నగర్, ఏ.యస్.ఆర్. నగర్, శ్రీనివాస నగర్, పోలీస్ క్వాటర్స్ పలనాటి కాలనీ, గోకుల్ నగర్, గొల్ల కంచరపాలెం, దుర్గ నగర్, అబిద్ నగర్, పోస్ట్ ఆఫీస్ ఏరియా, గోలీలా పాలెం, శ్రీనివాస నగర్, నందగిరి నగర్, చెక్కుడు రాయ బిల్డింగ్ ఏరియా, దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం, రామచంద్రా నగర్, పెద్దూరు, ఎంటీసీ పాలెం తదితర ప్రాంతాలు, పెందుర్తి జోన్ పరిధిలో గల శ్రీరామనగర్, శ్రీనుబాబునగర్, అజంత పార్క్, టైలర్స్ కాలనీ, ఉడా కాలనీ, పవర్ ఆఫీస్ ఎదురుగా, ఆర్.ఆర్.వి.పురం రజక కాలనీ తదితర ప్రాంతాలు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు తరపున కోరుచున్నాము, అత్యవసరం అయిన ప్రదేశములలో, నీటి ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేయడం జరుగుతుందని కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

# ఎంవిఆర్ చేతుల మీదుగా రెండు స్కార్పియో వాహనాల ప్రారంభం

**– చోడవరం ఇన్‌చార్జ్‌లకు స్కార్పియో వాహనాల బహూకరణ**



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 4, మేజర్‌న్యూస్:** ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు( ఎంవిఆర్ ) మరోసారి తన ప్రత్యేకత చాటుకున్నారు. తాజాగా రెండు కొత్త స్కార్పియో వాహనాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గైపూరి రాజు, కడిమి వెంకట పాల్గొన్నారు. ఎంవిఆర్ ప్రారంభించిన రెండు స్కార్పియో వాహనాలలో ఒకటిని అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గైపూరి రాజ్ కు, మరొకటిని చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం వెంకట్‌కు అందజేసినట్లు సమాచారం. ప్రజలకు చేరువగా ఉండి సేవా కార్యక్రమాలు వేగవంతం చేయాలనే ఉద్దేశంతో ఈ వాహనాలను అందించినట్లు తెలుస్తోంది. నాయకత్వంపై విశ్వాసానికి ఇది నిదర్శనమని కార్యకర్తలు పేర్కొంటున్నారు. దీనిలో భాగంగా ఎంవిఆర్ ను యువసేన సభ్యులు గైపూరి రాజు కడిమి వెంకట లు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు, అనకాపల్లి చోడవరం నియోజకవర్గాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పసుపక్షాదులకు నీరు అందుబాటులో ఉంచండి

**– 20 వేలు మట్టి పాత్రలు ఏర్పాటు కు కృషి చేస్తున్నాం – వన్యప్రాణులు వేటగాళ్ల బారిన పడకుండా చర్యలు చేపట్టాలి**

**– ప్రభుత్వం స్పందించి పశుపక్ష్యాదులకు నీటి వసతి కల్పించాలి – జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ**



**విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్:** పసుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచండని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం విశాఖపట్నం జిల్లా ఎంవిపి కాలనీ లోని ఆళ్వార్ దాస్ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ అధ్యక్షతన పశుపక్ష్యాదులకు నీరు మట్టి పాత్రలలో ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ఏడాది పసుపక్ష్యాదులకు నీరు ఏర్పాటు చేయడానికి 20 వేలు మట్టి పాత్రలు ఏర్పాటునకు కృషి చేస్తున్నాం అన్నారు. దేశం లో ప్రతి ఒక్కరూ స్పందించి పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలని కోరారు. సమస్త జీవరాశిని కాపాడుకుందామన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించి పశుపక్ష్యాదులకు నీటి వసతి కల్పించాలని కోరారు. విశాఖపట్నం జిల్లా అధికారులు కూడా స్పందించి పశుపక్ష్యాదులకు నీటి వసతి కల్పించాలని కోరారు. పక్షులు కోసం చిరుధాన్యాలు అందుబాటులో ఉంచాలని కోరారు. అడవుల్లో, కొండల మీద, తీర ప్రాంతాలలో వర్షాకాలంలో చిరుధాన్యాలు చల్లి పశు పక్ష్యాదులకు ఆహారం అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. వేసవి కాలంలో నీటి కోసం అడవి నుండి బయటకు వచ్చే వన్యప్రాణుల వేటగాళ్ల బారిన పడకుండా, వేట జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మ్యాంగో మేన్ అప్పాజీ, స్వాంతన సేవా సంస్థ ప్రతినిధి ప్రజ్ఞాన్ కుమార్, గ్రీన్ క్లైమేట్ టీం వాలంటీర్ జె రాజేశ్వరి, పలువురు లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొని మాట్లాడారు.

# విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన పెందుర్తి పోలీసులు

**- విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించిన పోలీస్ కార్యక్రమం**



**పెందుర్తి, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో సమాజ భద్రతతో పాటు యువత భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ సీఐ సతీష్ బుధవారం పెందుర్తి తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థులతో సమావేశమై వారి విద్యాభ్యాసం, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ లక్ష్యాలపై స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. క్రమశిక్షణ, సమయపాలన, మరియు మంచి స్నేహబంధాలు విద్యార్థి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని వివరించారు. ముఖ్యంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ గౌరవం, మరియు కెరీర్ అవకాశాలు తీవ్రంగా దెబ్బతింటాయని స్పష్టంగా అవగాహన కల్పించారు. "మత్తు పదార్థాలు క్షణికానందం ఇస్తాయి, కానీ జీవితాంతం బాధను మిగులుస్తాయి" అని పేర్కొంటూ యువత తమ లక్ష్యాలను మరువకుండా దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, అవసరమైన సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. "పోలీసులు మీ భద్రత కోసం మాత్రమే కాకుండా, మీ భవిష్యత్తు కోసం కూడా ఉన్నారు" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్శనతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, పోలీసుల పట్ల విశ్వాసం మరింత బలపడింది. వసతి గృహ విద్యార్థులు మరియు సిబ్బంది ఇన్స్పెక్టర్ గారి సందర్శనపై ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# మాకవరపాలెంలో మండలస్థాయి భాషోత్సవాలు



**మాకవరపాలెం, మార్చి 4, మేజర్ న్యూస్:** మాకవరపాలెం ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి భాషోత్సవాలను ఉత్సాహంగా నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పద్యపఠనం, భావవ్యక్తీకరణ, లేఖరచన, నీతికథలు, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ అచ్యుతరావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుంచే భాషలపై పట్టు సాధించాలన్నారు. భాషా ప్రావీణ్యం భవిష్యత్‌లో ఉన్నత విద్యా అవకాశాలకు, ఉద్యోగాలకు దోహదపడుతుందని సూచించారు. తూటిపాల, బూరుగుపాలెం, గిడుతురు, కేజీబీవీ, జంగాలపల్లి, కోడూరు పాఠశాలల నుంచి సుమారు 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రీజినల్ కోఆర్డినేటర్ గా బూడి ముత్యాలనాయుడు నియామకం



**దేవరాపల్లి, మార్చి 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు మాజీ డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడును వైఎస్సార్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల మాడుగుల నియోజకవర్గ వైఎస్సార్సీపీ శ్రేణులు హర్షాతిరేఖలు వ్యక్తం చేశారు. తమ నాయుకుడికి పార్టీలో ఎల్లప్పుడూ సముచిత స్థానం కల్పిస్తున్న వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీలు, వైస్ ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, వైఎస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్గా నియమితులైన తమ అభిమాన నాయుకుడు బూడి ముత్యాలనాయుడుకు బుధవారం నియోజకవర్గంలోని పలువురు పార్టీ నాయుకులు, శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలే లక్ష్యం

## : ఎంపీ శ్రీభరత్ – పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలు ప్రజలకు విస్తృతంగా చేరాలి



**విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యుడు మతుకుమిల్లి శ్రీభరత్ స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో నష్టాలు, చౌర్యాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ రంగ అభివృద్ధి, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా ఎలక్ట్రిసిటీ కమిటీ సమావేశంలో ఎంపీ సమీక్ష నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్‌తో పాటు విద్యుత్ శాఖ అధికారులు హాజరయ్యారు. పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజెలి యోజన పథకాన్ని మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబం సబ్సిడీల ప్రయోజనం పొందేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సబ్సిడీ విధానం, లబ్ధిదారుల అర్హత ప్రమాణాలపై స్పష్టమైన సమాచారం అందించి ప్రజల్లో విశ్వాసం పెంచాలన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించే పీఎం కూసుమ్ స్కీం అమలును వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఈ పథకం కింద చేపడుతున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకుని, రైతులకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా అమలు చేయాలని సూచించారు. మౌలిక వసతుల పురోగతిపై సమీక్ష జిల్లాలో కొనసాగుతున్న భూగర్భ విద్యుత్ కేబుల్ పనులు, ఈహెచ్టీ సబ్ స్టేషన్లు, 33/11 కేవీ సబ్ స్టేషన్లు, ఇంటర్ లింకింగ్ అభివృద్ధి పనుల పురోగతిపై ఎంపీ సమీక్షించారు. అదనపు పీటీఆర్లు, ప్రతిపాదిత కొత్త సబ్ స్టేషన్లు, ఫీడర్ స్టేషన్ల స్థితిగతులపై వివరాలు కోరారు. పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రేవంపేడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డీఎస్‌ఎస్) పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యుత్ నష్టాల తగ్గింపు, స్మార్ట్ మీటరింగ్ వ్యవస్థ, మౌలిక సదుపాయాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని సబ్ స్టేషన్లు, సేవల వివరాలతో సమగ్ర నివేదికలు, ప్రత్యేక మ్యాపులు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్.ఈ. శ్యాంబాబు, ట్రాన్స్‌కో ఎస్.ఈ. శివరామకృష్ణ, ఈఈలు ధర్మరాజు, శ్రీనివాసరావు, వీకే నాయుడు, సింహాచలం నాయుడు, డీఈఈ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కీర్తి రత్న, ఉమెన్ ఎక్స్ లెన్స్

## – 2026.అవార్డు 'బాలమ్మ ' కు ప్రధానం



**అనకాపల్లి, మార్చి 4, మేజర్‌న్యూస్:** మహిళా కీర్తి రత్న, ఉమెన్ ఎక్స్ లెన్స్ – 2026. అవార్డు "బాలమ్మ"కు బుధవారం ప్రధానం చేశారు. విజయవాడ గురు నానక్ నగర్ బెంజ్ సర్కిల్ లోగల సర్వోత్తమ గ్రంధాలయంలో సవ్యసాచి, శ్రీశ్రీ కళావేదిక అధ్వర్యంలో తెలుగు అచార్యులు అల్లాడ బాల సౌజన్య కుమారి తన ఆధ్యాతిక ప్రవచనాలకు అంతర్జాతీయ ముహిళా దినోత్సవం సంధర్భంగా శ్రీశ్రీ కళావేధిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, కమిటె మెంబర్ డా॥. పార్ధ సారధి చేతుల మీదగా "మహిళ కీర్తి రత్న " పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు, యువత ఆధ్యాత్మికతలో ఉన్న అనందాన్ని పొందితే నిరంతరం అభ్యున్నతిని సాధిస్తారని, విజయాలు చేకూరాలి అంటే మహిళలకు ఓర్పు, సహనంతో కూడిన విధానాన్ని ముహిళలు అవలంభించుకోవాలని తెలిపారు. "ప్రగతికి పునాధి– పట్టుదలే" అని కొనియాడారు.

# భావోద్వేగాల నిర్వహణ మరియు అంతరంగ శాంతి పై అంతర్జాతీయ వర్క్‌షాప్

## – ఐఐఏఎమ్ విశాఖపట్నంలో నిర్వహణ




**విశాఖఎడ్యుకేషన్, మార్చి 4, మేజర్‌న్యూస్:** భావోద్వేగాల నిర్వహణ మరియు అంతరంగ శాంతి (మేనేజింగ్ ఎమోషన్స్ అండ్ ఇన్నర్ పీస్ ) అనే అంశంపై ఒకరోజు అంతర్జాతీయ వర్క్‌షాప్ విశాఖపట్నంలోని ఐ ఐ ఏ ఎం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఆధ్యాత్మిక చింతకులు పాల్గొని వ్యక్తిగత వృత్తిపరమైన జీవితంలో భావోద్వేగ సమతుల్యత ప్రాధాన్యాన్ని చర్చించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య వక్తగా అమెరికా లోని ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ మ్యాట్ పేరెల్స్టెయిన్ మాట్లాడుతూ ఎమోషనల్ కోషెంట్ యొక్క ప్రాముఖ్యత రోజురోజుకూ పెరుగుతున్నదని పేర్కొన్నారు. బుద్ధి సామర్థ్యం ఐ క్యూ ఎంత ముఖ్యమో, భావోద్వేగాలను సమతుల్యం చేయడం, సమస్యలను ప్రశాంతంగా ఎదుర్కోవడం, ఇతరుల పట్ల అనుభూతి కలిగి ఉండడం కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. భావోద్వేగ సమతుల్యతే అంతరంగ శాంతికి మూలమని, వ్యక్తులు భావోద్వేగ అవగాహన మరియు స్వీయ నియంత్రణను అభివృద్ధి చేసుకుంటే కుటుంబాలు, సంస్థలు, సమాజం మరింత శాంతియుతంగా మారుతాయని ప్రొఫెసర్ పెర్ల్‌స్టీన్ పేర్కొన్నారు. వ్యక్తిగత స్థాయిలో అంతరంగ శాంతిని సాధించడం ద్వారా ప్రపంచ శాంతిని సాధించవచ్చని, అదే ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. రీడ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఐఐఏఎం చైర్మన్ డాక్టర్ ఎస్. పి. రవీంద్ర మేనేజ్‌మెంట్ విద్యలో భావోద్వేగ మేధస్సును సమన్వయం చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఐఐ ఏ ఏం డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ వి. కృష్ణమోహన్ సంస్థలో అకడమిక్ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని ప్రోత్సహించే వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ సి. కృష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతు భావోద్వేగ అవగాహన ఎంతో కీలకమని వివరించారు. భావోద్వేగ స్థిరత్వం కలిగిన వ్యక్తులు సరైన నిర్ణయాలు తీసుకోగలరని, విభేదాలను సృజనాత్మకంగా పరిష్కరించగలరని, సమాజంలో సహకారం మరియు శాంతి సంస్కృతిని పెంపొందించగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్మాన్సర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ విక్టర్ బాబు, డాక్టర్ శరబంది, డాక్టర్ ఉజ్జ్వల్ కుమార్ ఘటక్ తదితరులు కూడా పాల్గొని స్ట్రెస్ మేనేజ్‌మెంట్, భావోద్వేగ నియంత్రణ, దైనందిన జీవితంలో అంతరంగ శాంతిని పెంపొందించుకునే విధానాలు వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ముఖ్య ఘట్టంగా విశాఖపట్నంలోనిఐ ఐ ఏ ఏం అమెరికా లోని ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భావోద్వేగ మేధస్సు, శాంతి అధ్యయనం నాయకత్వాభివృద్ధి వంటి రంగాలలో అకడమిక్ కార్యక్రమాలు, వర్క్‌షాపులు, శిక్షణా కార్యక్రమాలు మరియు పరిశోధనలలో పరస్పర సహకారం అందించనున్నారు. వర్క్‌షాప్ చివరలో జరిగిన పరస్పర చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వారు భావోద్వేగాల నిర్వహణ పద్ధతులు శాంతి సంస్కృతిని ప్రోత్సహించడంలో విద్యాసంస్థల పాత్రపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# సబ్బవరం మండలంలో ఓ రాజకీయ నాయకుడి నిర్వాకం

## – ముస్లిం మైనారిటీ వర్గానికి చెందిన వారి ఇల్లు కబ్జాకి యత్నం – రౌడీలను పెట్టి కుక్కలతో బెదిరించే ప్రయత్నం – మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జిని ఆశ్రయించిన బాధిత కుటుంబం – ముస్లిం కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచిన బాబ్జి



**సబ్బవరం, మార్చి 4, మేజర్‌న్యూస్:** అధికారం మాది అందరూ మా చెప్పు చేతుల్లోనే అంటూ వి ర్రవీగుతూ మండలంలో ఓ రాజకీయ నాయకుడు నిర్వాకం ముక్కుని వేలేసుకునేలా ఉంది. ఓ ముస్లిం మైనారిటీ దంపతులపై ఆ నాయకుడు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. వివరాల్లోకి వెళితే భాధితుల కథనం మేరకు గొర్లివానిపాలెం లో నివాసం ఉంటున్న ఓ మైనార్టీ కుటుంబానికి చెందిన ఇంటిని తప్పుడు పత్రాలతో తనకున్న అధికార బలంతో కబ్జా చేసే ప్రయత్నం చేశాడు. ఆ ముస్లిం దంపతులను ఇంటి వద్ద ఆదివారం రాత్రి రౌడీలను పెట్టి వారికి మద్యం పట్టించి, కుక్కలతో బెదిరించే ప్రయత్నం చేశాడు. ఆ రాత్రంతా ఆ ముస్లిం కుటుంబం ఇంటి లోపల గడియ పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీశారు. బయటికి వస్తే మద్యం మత్తులో ఆ నాయకుడు అనుచరులు, దీనికి తోడు కుక్కలను సైతం వాళ్లు బయటకు రాకుండా కాపలాగా పెట్టడం ఆ నాయకుడి దౌర్జన్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. అధికారం చేతిలో ఉంటే ఏం చేసినా చెల్లి పోతుందిలే అన్న ధీమాతో ఆ ముస్లిం కుటుంబాన్ని ఇల్లు ఖాళీ చేయించడానికి చేయాల్సిన అన్ని ప్రయత్నాలు చేశాడు.కరెంటు తీగలు తెంపియడంతో ఆ రాత్రంతా ఉక్క పోతతో ఆ ముస్లిం దంపతులు ఆరోజు రాత్రి అనుభవించిన యాతన వర్ణనాతీతం. రక్షక భటుల కి ఫోన్లో సమాచారం అందించిన ఫలితం శూన్యం. అటు రెవెన్యూ ఇటు పోలీస్ అధికారులను చేతిలో పెట్టుకొని ముస్లిం కుటుంబం చెందిన ఇంటిని కబ్జా చేయడానికి అన్ని విధాల ఆ నాయకుడు ప్రయత్నించాడు. అధికార పార్టీ నాయకుడు కావడం వలన అధికారుల సైతం ఆ నాయకుడు మాటలకు చేష్టలకు వంత పాడారు. అసలే ముస్లిం కుటుంబం మైనార్టీ వర్గం చెందిన వారు కావడంతో అడిగే వారు ఉండరు కదా అనే ధీమాతో , ముస్లిం కుటుంబశీ ఉన్న ఇంటికి విద్యుత్ సరఫరాను తనకున్న పలుకబడితో కట్ చేయించి వారిని భయాందోళనకు గురి చేశారు. ఎవరికి ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ముస్లిం దంపతులు చేసేది లేక మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జికి ఫోన్లో వారికి జరిగిన అన్యాయాన్ని చెప్పుకుంటూ కన్నీరు మున్నూరు అయ్యారు. హుటాహుటిన మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి సోమవారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అండగా నిలిచారు. విషయం తెలుసుకొని ఆ ముస్లిం కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సివిల్ తగాదాల్లో పోలీసులు ఎందుకు తలదూర్చుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పత్రాలు సృష్టించి మమ్మల్ని బెదిరించి ఇంటిని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు షేక్ సలీమా శ్రీనివాస్ దంపతులు బాబ్జికి చెప్పుకుంటూ కన్నీరు పర్యంతమయ్యారు. పోలీస్ శాఖ కూడా తమకు న్యాయం చేయడం లేదంటూ ఏకరువు పెట్టారు. వాస్తవానికి తాము ఎవరికి ఇంటిని అమ్మలేదని తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లను బాబ్జికి చూపించారు. తమ ప్రమేయం లేకుండానే ఇంటి పన్ను కూడా మార్చేశారన్నారు. వెంటనే బాబ్జి గ్రామ కార్యదర్శి ఫోన్ చేసి ఏ డాక్యుమెంట్ల ఆధారంగా ఇంటి పన్ను మార్చారని అడిగారు. సదరు గ్రామ కార్యదర్శి నుండి సరైన సమాధానం రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే తిరిగి గతంలో ఎవరి పేరు మీద ఉందో వాళ్ల పేరు మీద ఇంటి పన్ను సరిచేయాలని ఆదేశించారు. తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఇంటినీ కబ్జా చేసే వారిపై చట్టపరమైన న్యాయపరమైన పోరాటం చేయాలని ముస్లిం దంపతులకు సూచించారు. తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. గండి బాబ్జి రాకతో అప్పటివరకు అదే ఇంటి వద్ద మద్యం సేవిస్తూ కుక్కలు గేటుకి కడుతూ భయభ్రాంతులకు గురి చేసిన అల్లరిమూకలు తోక ముడిచారు. తమకు జరిగిన అన్యాయాన్ని ముస్లిం దంపతులు స్పందనలో జిల్లా కలెక్టర్ కి, జిల్లా ఎస్పీకి ఇప్పటికే రాతపూర్వక ఫిర్యాదు చేశారు. సబ్బవరం మండలంలో రాజకీయ పలుకుపడుతూ భరితగించిన వారిపై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖలు కఠిన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది దీనిపై అధికారులు ఏ రకంగా వ్యవహరిస్తారు వేచి చూడాల్సిందే.

## మాజీ సీఎం వైయస్ జగన్ కలిసిన శ్రీపతి రామకృష్ణ



**మునగపాక, మార్చి 4, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లాలో అరకు లో మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదకపూర్వకంగా కలిసిన మునగపాక మండలం వైస్సార్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీ పతి రామకృష్ణ బుధవారం కలిశారు, ఈ సందర్భంగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పడలేదని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ దృష్టికి విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీపతి రామకృష్ణ తెలిపారు,

## బాలికలకు ఆత్మ రక్షణపై అవగాహన



**దేవరాపల్లి, మార్చి 4, మేజర్‌న్యూస్:** మహిళలపై దాడులు జరిగినప్పుడు అత్యవసర పరిస్థితుల్లో తమను తాము రక్షించుకునేందుకు మెలుకువలు అవసరమని స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ అన్నారు. ఈ మేరకు మండలంలోని బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆత్మ రక్షణ మెలకువలను నేర్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అంశంపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ నిపుణులతో విద్యార్థులకు లైవ్ డెమినిస్ట్రేషన్ అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, 100/112 కాల్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని మహిళలకు ధైర్యాన్ని ప్రబోధించే ప్రసంగాలను చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంచార్జ్ ఎస్ఓ కె.లక్ష్మి, పిఈటి కుమారి, ఉపాధ్యాయుని బృందం, మహిళ కానిస్టేబుల్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయలకు మద్దతు ధర

**- ప్రకటించాలని కలెక్టర్ కు వినతి**



**దేవరాపల్లి, మార్చి 4, మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని హోల్సేల్ కూరగాయల మార్కెట్లో టమాటా ధరలు పతనమవడంతో రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి డి.వెంకన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన్ బాబు తెలిపారు. కూరగాయలకు మద్దతు ధర ప్రకటించి మార్కెటింగ్ శాఖ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బుధవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు వినతిపత్రం సమర్పించారు. హోల్సేల్ మార్కెట్లో దళారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసం చేస్తున్నారని, ధర ఒక్కసారిగా తగ్గించేయడంతో రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆ ఫిర్యాదులో వారు పేర్కొన్నారు.

## మహిళా సాధికారతకు ఆత్మరక్షణే తొలిమెట్టు

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**అనకాపల్లి, మార్చి 04, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థినులకు "ఆత్మరక్షణ మెలుకువలు" పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో పోలీస్ అధికారులు, మార్షల్ ఆర్ట్స్ నిపుణులతో కలిసి విద్యార్థినులకు ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించి, అత్యవసర పరిస్థితుల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలో వివరించారు. కశింకోట మండలంలోని నరసింగిబిల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఎస్‌హెచ్ఓ స్వామి నాయుడు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఉమెన్ పీఎస్ సీఐ నీలిమ, సీఐ సతీష్, ఎస్సై లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. నాతవరం మండలంలోని డి.ఎర్రవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్సై తారకేశ్వరరావు, శక్తి టీమ్ సభ్యులు విద్యార్థినులకు శిక్షణ ఇచ్చారు. ఎస్.రాయవరం మండలంలోని కోరుప్రోలు హైస్కూల్‌లో నక్కపల్లి సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. యలమంచిలి మండలంలోని భాష్యం స్కూల్‌లో టౌన్ ఎస్సై సావిత్రి ఆధ్వర్యంలో విద్యార్థినులకు మెలుకువలు నేర్పారు. నక్కపల్లి మండలంలోని కె.జి.బి.వి పాఠశాలలో ఎస్సై సాహిబా అంజుమ్ ఆధ్వర్యంలో ఆత్మరక్షణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "మహిళల భద్రత కేవలం చట్టాల ద్వారానే కాకుండా, వారిలో పెరిగే ఆత్మవిశ్వాసం ద్వారా కూడా సాధ్యమవుతుందన్నారు. ప్రతి విద్యార్థిని చిన్నతనం నుంచే ఆత్మరక్షణ మెలుకువలను నేర్చుకోవాలన్నారు. ఆపద సమయంలో భయం వీడి, ధైర్యంతో ఎదురుదాడి చేయడం ద్వారా తమను తాము రక్షించుకోవచ్చునన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఎప్పుడూ మహిళల భద్రతకు పెద్దపీట వేస్తుందని, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థినుల్లో ధైర్యాన్ని నింపుతాయని నేను విశ్వసిస్తున్నాను అని పేర్కొన్నారు. మార్షల్ ఆర్ట్స్ నిపుణులతో విద్యార్థినులకు లైవ్ డెమోనిస్ట్రేషన్. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు 'డయల్ 100/112' వినియోగంపై అవగాహన.?ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పోలీసు అధికారుల పిలుపునిచ్చారు.

## డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

**- నిబంధనలకు విరుద్ధంగా వాహనాల నడుపుతున్న 9 మందిపై కేసులు నమోదు- వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి ...డిఎస్పి శ్రీనివాసరావు**



**నర్సీపట్నం, మార్చి 04, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై రమేష్ మరియు నర్సీపట్నం టౌన్ పోలీసు సిబ్బంది తో కలిసి చింతపల్లి రోడ్ లో గల నర్సీపట్నం ఏఎస్పీ కార్యాలయం గేట్ ముందు వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వాహనాల తనిఖీలలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై మొత్తం 09 కేసులు నమోదు చేసామని. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించి సురక్షితంగా వాహనాలు నడపాలని అవగాహన కల్పించామన్నారు. ప్రజలకు రహదారి భద్రత ఎంతో ముఖ్యమని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మరియు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని మద్యం సేవించి వాహనం నడపరాదని. రేష్ డ్రైవింగ్. త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరమని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ప్రమాదాల జరిగితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ వాహనాల నడిపితే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని డిఎస్పి తెలిపారు

## నేడు మార్టూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి పండగకు ఏర్పాట్లు పూర్తి



**అచ్యుతాపురం, మార్చ్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో మార్టూరు గ్రామంలో నిలిచి ఉన్న శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి పండుగ ఈనెల 5న గురువారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ కే వి బి శ్రీను రాజు తెలిపారు. ఈ సందర్భముగా చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురువారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు వేస్తామని వేకువ నుండే అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో ఘనంగా పూజలు నిర్వహిస్తామని దర్శనంకు వచ్చిన భక్తులకు ఇటువంటి ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు సాయంత్రం పలు సంస్కృత కార్యక్రమంలో బాణసంచా కార్యక్రమం ఘనంగా ఉంటుందని తెలిపారు

## విద్యార్థుల స్వీయ రక్షణ కోసం పోలీసులు కృషి

**- మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు**

**- భవిష్యత్తు కొరకు అవగాహన**



**నర్సీపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్:** మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా, అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డీఎస్పీ, శ్రీనివాసరావు నర్సీపట్నం గారి ఆదేశాల మేరకు, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ ఎస్.ఐ. ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని ఏపీ సోషల్ వెల్ఫేర్ స్కూలు మరియు కాలేజీలో చదువుతున్న బాలికలకు మహిళల స్వీయ రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ గఫూర్ మాట్లాడుతూ విద్యార్థిని అండగా పోలీస్ ఎప్పుడు ఉంటుందని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిగ్రీ కాలేజీకి చెందిన జాతీయ స్థాయిలో కరాటే పోటీలలో పాల్గొన్న మౌనిక బాలికలకు స్వీయ రక్షణ పద్ధతులను ప్రాక్టికల్‌గా వివరించారు. మహిళా విద్యార్థినులకు డయల్ 112 అత్యవసర సేవలు, షీ టీమ్స్, శక్తి యాప్ మరియు మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై సరళమైన అవగాహన కల్పించబడింది. ఎలాంటి వేధింపులు లేదా సమస్యలు ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సియాంక్ ఫార్మా లో ఘనంగా 55వ భద్రత వారోత్సవాలు ప్రారంభం



**పరవాడ, మార్చి 4, మేజర్‌న్యూస్:** 55వ జాతీయ భద్రత దినోత్సవ వేడుకలతో పాటు వారోత్సవాల నిర్వహణ ఫార్మాసిటీలో గల సియాంక్ ఫార్మా పరిశ్రమ లో ప్రారంభమయ్యాయి . మొదటిరోజు బుధవారం నాడు జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా పరిశ్రమలో ఉద్యోగులు కార్మికులు పని ప్రదేశంలో భద్రత పాటిస్తామని అంటూ ప్రతిజ్ఞ చేశారు. పరిశ్రమలలో భద్రతకు అధిక ప్రాధాన్యత నివ్వడం ద్వారా ఉద్యోగులు కార్మికుల కుటుంబాలు సంతోషాలతో ఉంటాయని పరిశ్రమ డైరెక్టర్ కె సుబ్బారావు అన్నారు. పని ప్రదేశంలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. పరిశ్రమలో అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తున్న ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తమ పరిశ్రమలో భద్రత నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది భద్రతా వారోత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు అనేక ఏర్పాట్లను చేశారు. పరిశ్రమలో ఉద్యోగులు, కార్మికుల భద్రతే మా ప్రాధాన్యత అంటూ పరిశ్రమలో ఇప్పటికే అనేక భద్రత పరికరాలను ఉద్యోగులు కార్మికులకు అందుబాటులో ఉంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలి

– వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న డిమాండ్



**దేవరాపల్లి, మార్చి 4, మేజర్‌న్యూస్:** రేషన్ డీలర్లు సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న డిమాండ్ చేశారు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్పుడు రేషన్ డీలర్ అంటే సమాజంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉండేదని, ఆర్థిక ఇబ్బందులు లేకుండా సొంత ఊరిలోనే ఉపాధిని పొందుతూ దర్జాగా జీవించే పరిస్థితులు ఉండేవన్నారు. ఒక గౌరవ ప్రదమైన సేవకుడు గా భావించేవారని తెలిపారు. గతంలో రేషన్ డీలర్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమానంగా ప్రజలు గౌరవించే వారని తెలిపారు. ఇది ఒకప్పటి మాట అయితే ప్రస్తుతం వీటన్నింటికీ భిన్నంగా రేషన్ డీలర్ల బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని అన్నారు. గతానికి భిన్నంగా రేషన్ డీలర్ల పరిస్థితి విగ్రహం పుష్టి నైవేద్యం నాస్తి అన్న చందంగా నేడు మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. సొంత ఊరిలోనే ఉంటూ, కుటుంబ మంతా సంతోషంగా జీవించిన రేషన్ డీలర్లు బతుకులు ప్రస్తుతం చిన్న భిన్నమయ్యే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. జీరో ఆదాయంతో బతుకు జీవుడా అంటూ రేషన్ డీలర్ షిప్లను వదులు కోలేక మరో పని చేసుకోలేక ఊసురోమంటూ బతుకు తున్నారని తెలిపారు. ప్రభుత్వం రేషన్ డీలర్లతో వెట్టి చాకిరీ చేయించుకుంటు ఆదాయ మార్గాలను చూపించకుండా డీలర్లు కమిషన్ తో పని లేకుండా గౌరవ వేతనం చెల్లించాలని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 వేలకు పైగా రేషన్ డీలర్ల బతుకులకు కనీస ఆదాయ మార్గాన్ని చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వ తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# అక్షర ఆంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షలలో పాల్గొన్న మహిళలు



**రావికమతం, మార్చి 4, మేజర్‌న్యూస్:** అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలో నిర్వహించిన ప్రీ ఫైనల్ పరీక్షలలో 3300 మంది మహిళలు పాల్గొన్నారు. నిరక్షరాస్య మహిళ లను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు అక్షర ఆంధ్ర కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా నిరక్షరాస్యులు నేర్చుకున్న పదాలు అక్షరాలపై ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు మండలంలో 66 సెంటర్లో పరీక్షలు నిర్వహించారు. వెలుగు ఏపీఎం ఈశ్వరరావు, సి సి కృష్ణ పరీక్షల నిర్వహణ తనిఖీ చేశారు.

# స్పీడ్ అందుకున్న సమగ్ర కుటుంబ సర్వే



**రావికమతం, మార్చి 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే ముమ్మరంగా సాగుతుంది. ఈ సర్వేలో రావికమతం పూర్తిగా వెనుకబడింది. దీంతో మండల కేంద్రంలో 20 మంది సచివాలయ సిబ్బంది బుధవారం సర్వేలో పాల్గొన్నారు మండల కేంద్రంలో 1400 గృహాలకు గాను 500 గృహాల కి మాత్రమే సమగ్ర కుటుంబ సర్వే ఇంతవరకు చేయగలిగారు. దీనిపై ఉన్నతాధికారులు నుంచి అక్షింతలు ఎదురవడంతో మండలంలో వివిధ సచివాలయలలో పనిచేస్తున్న సిబ్బంది ఇక్కడికి వచ్చి సర్వే నిర్వహిస్తున్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్వీయ రక్షణ పై అవగాహన

– మహిళల భద్రతకు పోలీసులు అండ... సీఐ రేవతమ్మ



**నర్సీపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు. నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ శక్తి టీమ్‌తో కలిసి నాతవరం మండలం, డి ఎర్రవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలకు స్వీయ రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రేవతమ్మ మాట్లాడుతూ మహిళలు స్వీయ రక్షణ కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని విద్యార్థులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని. ఈ కార్యక్రమంలో సర్పంచ్ . ప్రధాన ఉపాధ్యాయులు టీచర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు ప్రాథమిక స్వీయ రక్షణ పద్ధతులపై అవగాహన కల్పించడం మరియు మహిళల భద్రతపై చైతన్యం సృష్టించడం లక్ష్యంగా కార్యక్రమ నిర్వహించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు.

# ఉత్సాహంగా మండల స్థాయి భాష దినోత్సవం పోటీలు



**రావికమతం, మార్చి 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం మండల స్థాయి భాష దినోత్సవ పోటీలు నిర్వహించారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు తెలుగు ఇంగ్లీష్ హిందీ మాధ్యమాలలో పద్య పఠనము, వ్యాసరచన, డిబేట్ పోటీలు జరిగాయి. ఒక్కొక్క పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు వీటిలో పాల్గొన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9మంది విద్యార్థులను ఎంపిక చేసి మండల విద్యాశాఖ అధికారి కి తెలియజేశారు. మరుపాక మోడల్ స్కూల్ తోటకూర పాలెం జెడ్. కొత్తపట్నం హై స్కూల్ విద్యార్థులు ఈ పోటీలకు దూరంగా ఉన్నారు. రావి గంధం జిల్లా పరిషత్ హైస్కూల్ స హెచ్ఎం బివి శ్రీనివాసరావు సిఆర్పి రామారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మూలపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**మునగపాక, మార్చి 4, మేజర్‌న్యూస్:** మండలంలో మూల పేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ నిధులతో సంపద తయారీ కేంద్రం మరియు స్మశాన వాటిక వద్ద ప్రహరీ గోడ మరియు టాయిలెట్స్ నిర్మాణం కొరకు సర్పంచ్ బిసెట్టి గంగ అప్పల నాయుడు బుధవారం భూమి పూజ నిర్వహించారు, పంచాయతీ పాలకవర్గం గ్రామంలో గల రెండు స్మశానాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టమని బి.గంగఅప్పల నాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, ఆడారి సన్యాసినాయుడు, మొల్లేటి గోవిందరావు,కాండ్రేగుల శ్రీనివాసరావు,తో పాటు ఆవకాలవ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు,విశాఖ డైరీ మాజీ అధ్యక్షులు కాండ్రేగుల నాగేశ్వరరావు సరగడం నాగేశ్వరరావు, ఎల్లపు రాజేశ్వరరావు, ఆడారి కాశీ రావు, గ్రామ పెద్దలు మొల్లేటి పరమేష్ బొడ్డేడ ఆదికుమార్ బొడ్డేడ నాగరాజు ఆడారి నూకరాజు బొడ్డేడ ఆదిరాజు తదితరులు పాల్గొన్నారు

# టమాటా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వెసులుబాటు

– రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు హామీ



**దేవరాపల్లి, మార్చి 4, మేజర్‌న్యూస్:** మండలంలోని సుమారు 40 ఎకరాలు పైబడి టమాటా సాగు చేస్తున్న రైతులకు రైతు బజార్లో అమ్ముకునేందుకు వెసులుబాటు కల్పిస్తున్నామని ఉద్యానవన శాఖ అధికారులు బుధవారం దేవరాపల్లి హోల్ సేల్ కాయగూరల మార్కెట్ లో రైతులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఉద్యానవన శాఖ మార్కెటింగ్ కమిటీ ఏడి ఎల్. అశోక్ కుమార్, మండల ఉద్యానవన శాఖ అధికారిణి కిరణ్మయి మాట్లాడుతూ.. టమాటా రైతులంతా రైతు బజార్లో అమ్మకాలు సాగించేలా చర్యలు చేపడతామని, అలాగే మండలంలోని టమాటా తోటలను పరిశీలించడం జరిగిందన్నారు. డిమాండ్ కు మించి సీజన్లో అధిక టమాటా రావడంతో ఒక్కసారిగా ధర పడిపోయిందని, టమాటా తో అధిక రకమైన పచ్చడ్లు తయారు చేసి మరింత డబ్బులు చేసుకునే అవకాశాలు ఉన్నాయని, వీటి కోసం ప్రభుత్వం సబ్సిడీలు కూడా అందజేస్తుందని రైతులకు తెలిపారు. డిమాండ్ ను బట్టి కాయగూరల పంటలు వేయడంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని వారు తెలిపారు. మార్కెటింగ్ సెక్రెటరీ ఎస్. బంగారురాజు, కాయగూరలు మార్కెట్, రైతు పండించే కాయగూరల, పండ్ల తోటలను పరిశీలించిన వారిలో ఉన్నారు.

# మునగపాక లో అక్షర ఆంధ్ర కార్యక్రమం



**మునగపాక, మార్చి 4, మేజర్‌న్యూస్:** మండలం లో అన్ని గ్రామాలలో "అక్షర ఆంధ్ర " కార్యక్రమం భాగంగా బుధవారం అన్ని పంచాయతీ లలో అక్షర ఆంధ్ర కార్యక్రమం గ్రామశీ లో నీరక్యరసులు గా వున్నా వారిని అక్షర్యసులు చేయుటకు డి ఆర్ డి ఎ ద్వారా 2000 మంది మహిళను డిడబ్ల్యూఎంఏ ద్వారా 1000 మంది ని. అక్షరాశులుగా గా చేయుటకు ఎంపీడీవో ఎం ఉషారాణి టార్గెట్ గా నిర్ణయించారు,దానిలో భాగగా 10మంది లేరనర్స్ కు ఒక్క ఓలెంటర్ టీచర్ ఏర్పాటు చేసి లేరనెస్ కు 100గంటలు విద్య బోధన చెయ్యాలి అని ఎంపీడీఓ,. ఏపీఎం డిఆర్డిఏ, ఏపీవో, డ్వామా, వారి సహకారం తో ప్రతి గ్రామం లో తరగతులునిర్వహించి యున్నారు వీటీ లో క్లాస్ రూమ్ బొదన 40 గంటలప్రతిక్టిసింగ్ బోదన 45 గంటలు వీడియోస్ ద్వారా బోధన 15గంటలకుమొత్తం 100 గంటలకు బోధన చెయ్యాలని నిర్ణయించారు మండలం లో 3024 మంది రిజిస్ట్రేషన్ చేయుట జరిగింది 302 మంది వాలంటీర్ టీచర్స్ సహాయం తో జరుగుతుంది ప్రభుత్వం అదికారు ఆదేశాలు అనుసనుశించి బుధవారం వారి శిక్షణ ఇచ్చిన అక్షర ఆంధ్ర సాధన పత్రాలు నుండి ప్రశ్నపత్రం 5 పేపర్ ను ప్రీ ఫైనల్ పరిక్ష ను నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఉషారాణి,ఏవో ప్రసాద్, ఏటీఎం వై బాలరాజు, ఏపీవో శివ,తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

## – నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్**: నగర పరిధిలో పెండింగ్ లో ఉన్న పలు ఇంజనీరింగ్ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.వి.సత్యనారాయణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లతో నగరంలో చేపడుతున్న పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు వార్డులలో చేపడుతున్న పనులు చాలా వరకు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కోరినందున ప్రత్యేకించి ఈ సమీక్ష నిర్వహించవలసి వచ్చిందని మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. విశాఖ నగర అభివృద్ధికి ఇంజనీరింగ్ విభాగం కీలకమని, నగరంలో చేపడుతున్న ఇంజనీరింగ్ పనుల్లో చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన చేపట్టి నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జోన్ లో పనులు మందకొడిగా సాగుతున్నాయని, పనులను వేగవతం చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే వార్డులలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల యొక్క పనులు చేస్తున్నప్పటికీ ఆ పనులకు సంబంధించి శిలాఫలకాలను ఆ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం లేదని సభ్యులు తెలిపారని , ప్రతి అభివృద్ధి పనులకు శిలాఫలకం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమృద్ధిగా పరిశుభ్రమైన తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు.

## అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదార గ్రామంలో 31వ రోజుకు చేరుకున్న దళితుల భూమి పోరాటం



**విశాఖపట్నం, మార్చి 4, మేజర్‌న్యూస్**: అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం పంచదార గ్రామం సర్వేనెంబర్ 2లోని 43, 63 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూడటం దుర్మార్గం 1978 నుండి 31 దళితుల కుటుంబాలు సాగులో ఉన్న ఈ భూమి వారి జీవనాధారం తమ భూములను కాపాడుకోవడానికి గత 30 రోజులు నుండి చిన్న పిల్లలతో సహా దళితుల కుటుంబాలు నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం దారుణం దళితుల భూమి పోరాటానికి మద్దతుగా జూపూడి ప్రభాకర్ ఉంటామని చెప్పడం జరిగింది దళితులు భూమిపై ప్రభుత్వం కన్నెత్తి చూసిన సహించేది లేదు అవసరమైతే మా ప్రాణుల హరిపించి తీర్చుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని చెప్పడం జరిగింది ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి మాల మహానాడు నాయకులు దళిత సంఘాల నాయకులు వైయస్సార్ పి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులు అందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రాంబిల్లి మండలం వైయస్సార్ నాయకులు ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలమంచిలి. నియోజకవర్గ దివంగుల ఈ భాగం అధ్యక్షుడు రేబాక రాము గూటాల నాగ అప్పలరాజు బుడి బండి అప్పారావు గారపాటి అబద్ధం టీ లోవరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# "మ్యాన్ ఆఫ్ గాడ్" ప్రభాకరరావుకు ఘన నివాళి

## – ఫిలడెల్ఫియా చర్చిలో భక్తిశ్రద్ధల మధ్య స్మారక సభ



**అచ్యుతాపురం, మార్చు 4, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం లోని ఫిలడెల్ఫియా చర్చిలో దివంగత అలుగు ప్రభాకరరావు స్మారక సభ భావోద్వేగం మధ్య ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక సేవలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయనకు విశ్వాసులు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అశ్రునివాళులు అర్పించారు. పాస్టర్ శ్యామ్ కుమార్, పాస్టర్ సుజాతమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రభాకరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన స్మరణ సభలో పలువురు వక్తలు ఆయన జీవితం, సేవలను స్మరించుకుంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. ముఖ్యఅతిథులుగా అలుగు రాజ్‌కుమార్, సభాధ్యక్షుడు చికిలే ప్రకాష్, ఏసుదాస్, జి. విజయ్‌కుమార్, డి. జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభాకరరావు జీవితం నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలిచిందని, నైతిక విలువల పెంపొందింపునకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తూ అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. వక్తలు ఆయనను "మ్యాన్ ఆఫ్ గాడ్"గా అభివర్ణిస్తూ వినయశీలత, సేవా నిబద్ధత, ప్రేమాభిమానాలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజానికి అంకితభావంతో జీవించిన ఆయన సేవలు తరతరాలకు ఆదర్శమని, యువత ఆయన చూపిన సేవామార్గాన్ని అనుసరించాలని సూచించారు. కార్యక్రమానికి ప్రాంతీయ ప్రజలు విశేషంగా హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభాకరరావు అందించిన ఆధ్యాత్మిక సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అభిప్రాయపడ్డారు.

## అనకాపల్లి వైసిపి జిల్లా అధ్యక్షులుగా బొడ్డెడ ప్రసాద్



**మునగపాక, మార్చి 4, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా బొడ్డేడ ప్రసాదను నియమిస్తున్నట్లు కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి, మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలు వైసీపీ కార్యకర్తలు సహకారంతో రానున్న స్థానిక ఎన్నికలలో వైసిపి జండా ఎగరవేద్దామని బొడ్డెడ ప్రసాద్ అన్నారు, ప్రస్తుతం అనకాపల్లి వైసిపి పార్లమెంట్ సమన్వయకర్త, అరకు పార్లమెంట్ వైసిపి పరిశీలకులు గా పనిచేస్తున్నారు, వైసిపి పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు ఏ కార్యక్రమం తలపెట్టిన దిగ్విజంగా పూర్తి చేసి, వైయస్ జగన్మోహన్ రెడ్డి మన్ననలు పొందారు, అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా బొడ్డేడ ప్రసాద్ ఎన్నిక పట్ల మండల నాయకులు, పెంటకోట స్వామి సత్యనారాయణ, ఆడారి త్రిమూర్తులు, కాండ్రేగుల నూకరాజు, దొడ్డి కోటేశ్వరరావు, మద్దాల నాగప్పారావు, సుందరపు తాతాజీ, దిమ్మల అప్పారావు,ఆడారి కాశి బాబు, కర్రి పెద్దఅబ్బాయి,మొల్లేటి శంకర్ , మద్దాల వీరి నాయుడు,బొడ్డెడ శ్రీనివాసరావు, పెతకం శెట్టి రామ జోగినాయుడు, మల్ల కనుమ నాయుడు,దొడ్డి వరాహ, దొడ్డి బుజ్జి, బి శెట్టి గంగఅప్పల నాయుడు, కాండ్రేగుల కిరణ్, మల్ల కాశి సురేష్ ,బొడ్డేడ బుజ్జి, పిట్ట మంగారెడ్డి, కర్రి మురళి,శ్రీపతి రామకృష్ణ, బి శెట్టి ఈశ్వరరావు, కాండ్రేగుల జగన్,చీర రమణమ్మ, చీర జోగు నాయుడు, తదితరులు అభినందనలు తెలియజేశారు

# సాంకేతిక పరిజ్ఞానంతో ఆచూకీ కనుగొన్న పోలీసులు..



**జగదాంబ, మార్చి 04, మేజర్‌న్యూస్:** విశాఖ మహారాణిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో మనస్తాపంతో తన ఇద్దరు చిన్నారులను వెంటబెట్టుకుని ఇంటి నుంచి వెళ్లిపోయిన వివాహితను వేగంగా గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు సురక్షితంగా చేర్చిన విశాఖ నగర పోలీసులు ప్రశంసలు అందుకున్నారు. తల్లిదండ్రులు మందలించడంతో మనస్తాపానికి గురైన మహిళ ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఆమె తల్లిదండ్రులు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే ఎంఆర్ పేట పోలీసు సిబ్బంది అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజ్ మరియు ఫీల్డ్ ఇంటెలిజెన్స్‌ను సమర్థంగా వినియోగించి, తక్కువ సమయంలోనే మహిళ మరియు ఇద్దరు చిన్నారుల ఆచూకీ గుర్తించారు. అనంతరం వారిని సురక్షితంగా తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనలో పోలీసుల చాకచక్యం, వేగవంతమైన స్పందన కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి మహారాణిపేట పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంలో అదే విధమైన నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజల భద్రత, శ్రేయస్సు కోసం విశాఖ నగర పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నారనే విషయాన్ని ఈ ఘటన మరొకసారి చాటి చెప్పింది.రి

# రైలు కిందపడి ఇంజనీరింగ్ విద్యార్థిని దుర్మరణం



**టెక్కలి, మార్చి 04, మేజర్‌న్యూస్:** రైలు కిందపడి ఐతమ్ ఇంజినీరింగ్ విద్యార్థిని దుర్మరణం చెందిన సంఘటన టెక్కలి సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండలంలోని టెక్కలి నుండి నౌపడ వెళుతున్న రైలు కింద తలగాం సమీపంలో ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని రైలు కిందపడి మృతి చెందింది. దీంతో ఒక్కసారిగా ఆ చుట్టుపక్కల విషాదఛాయలు అలుముకున్నాయి. అయితే మృతి చెందిన సంఘటన స్థలంలో టెక్కలి సమీపంలో ఉన్న ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్--- ఐటీ విద్యార్థినిగా చదువుతున్న కింతలి. ప్రవళిక అనే కళాశాలకు చెందిన ఐడి కార్డ్ మరియు నందిగాం బస్ స్టాప్ ఐడీ కార్డు లభ్యం అయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఆ విద్యార్థినిధి నందిగాం మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించబడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యం కి తెలియపరచగా ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులకు మృతి చెందిన వివరాలను తెలిపారు. ఆ విద్యార్థిని ఎందుకు మరణించింది అన్న విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది. దీనిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మసీదులో రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న:ఎంపీ కలిశెట్టి



**రణస్థలం, మార్చి 4,మేజర్ న్యూస్** : విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం రంజాన్ మాసం పురస్కరించుకుని ఎచ్చెర్ల నియోజకవర్గంరణస్థలం మండలం, పైడి భీమవరంలో మస్జిద్-ఎ-లతీఫ్ మసీదులో ముస్లిం పెద్దలు షేక్ బాబ్జి, మహమ్మద్ ఇలియాస్ వారి ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. అనంతరం వారికి గల సమస్యలు తెలుసుకొని అర్జీలు తీసుకొని వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా ముస్లిం జెఏసి కన్వీనర్ సలీం బాయ్, స్థానిక నాయకులు పైడి భీమవరం ఎక్స్ సర్పంచ్ రౌతు శ్రీనివాస్, రామ్ రెడ్డి, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంపోలు పంచాయతీలో లింగాలవలస గ్రామానికి శాశ్వత రహదారి



**శ్రీకాకుళం మార్చి 4 మేజర్ న్యూస్** :ఎన్నో ఏళ్లుగా రైతులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గారు తన సొంత నిధులతో అంపోలు పంచాయతీ పరిధిలోని లింగాలవలస గ్రామంలో సచివాలయం నుండి సమశాన వాటిక వరకు సుమారు 2 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల వినతిని గౌరవిస్తూ ప్రారంభమైన ఈ అభివృద్ధి కార్యక్రమం ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది.లింగాలవలస గ్రామ ప్రజల సమక్షంలో ఎక్స్కవేటర్ సహాయంతో అడవి క్లియరెన్స్ పనులు ఇప్పటికే చివరి దశకు చేరుకున్నాయి. ఈ రహదారి పూర్తయితే గ్రామ రైతులకు రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడనుంది. ముఖ్యంగా పంటల తరలింపు సులభమవడంతో పాటు, అత్యవసర సేవలు గ్రామానికి వేగంగా చేరుకునే అవకాశముంది. దీని ద్వారా గ్రామ ఆర్థికాభివృద్ధికి బలమైన పునాది ఏర్పడనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అదే రహదారిని గ్రామ ప్రజలతో కలిసి అంపోలు గ్రాజూ ఛైర్మన్ గారు సందర్శించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి, అందరికీ అనుకూలంగా ఉండే విధంగా చక్కటి అలైన్‌మెంట్‌ను రూపొందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు, గ్రామ ప్రజలందరికీ ఆయన పేరుపేరునహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తన సొంత నిధులతో ఎంతో అందంగా, శాశ్వతంగా ఈ రహదారిని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్ గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. "ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకత్వమే నిజమైన సేవ" అని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. అలాగే "గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగే ప్రయత్నమే ప్రజల విశ్వాసానికి పునాది" అని అభిప్రాయపడ్డారు.ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత లింగాలవలస గ్రామం కొత్త అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందనే నమ్మకంతో గ్రామ ప్రజలంతా ఈ ప్రయత్నాన్ని హర్షిస్తూ, ప్రోత్సహిస్తున్నారు. రైతుల కష్టాలకు ఊరట కలిగించే ఈ శాశ్వత రహదారి గ్రామానికి కొత్త ఆశలు, కొత్త అవకాశాలు తీసుకురానుంది. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అంపోలు పి ఎ సి ఎస్ ఛైర్మన్ గొండు వెంకటరమణ మూర్తి, నీటి సంఘం అధ్యక్షులు వెలమల శ్రీనివాస్, మాజీ వైస్ ప్రెసిడెంట్ ముద్దాడ సత్యం, మాజీ ఎంపీటీసీ రుప్ప ముసలి నాయుడు, యూనిట్ ఇంచార్జీ ముద్దాడ ఎర్రన్నాయుడు, శింటు మల్లేష్, బైరి జగన్నాథం, చల్ల గోవింద, ముద్దాడ ప్రభాకర్, చల్ల శేఖర్ పర్యవేక్షణలో పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భోజనశాల పరిశుభ్రంగా ఉంచాలి



**కోటబొమ్మాళి, మార్చి 4, మేజర్ న్యూస్:**భోజనశాలను పరిశుభ్రంగా ఉంచాలనీ మండల పరిషత్ పరిపాలనాధికారి, పాఠశాల ప్రత్యేక అధికారి నారాయణ రావు అన్నారు. వారు కొత్తపేటలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పెట్టి పరిశీలించగా మొత్తం 273 విద్యార్థునులు కు గాను 257 మంది హాజరులో ఉన్నారు. అలాగే ఆహార పట్టిక ప్రాప్తికి 245 గుడ్లు కూర అందించినట్లు ఆయన గుర్తించారు. అలాగే కాలపరిమితి తేదీలను పరిశీలించగా సక్రమంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు పెట్టే పెసర పప్పు నాణ్యమైనది పెట్టాలని ఆయన సూచించారు. సరుకుల నిల్వల రిజిస్టర్ ను పరిశీలించి, నిల్వలు సరిపోయినట్లు ఆయన గుర్తించారు. భోజన శాల మాత్రం చాలా ఇబ్బందికరం గా ఉన్నదనీ, దానిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## వేరుశెనగ అధిక దిగుబడులపై అవగాహన



**కోటబొమ్మాళి, మార్చి 4, మేజర్ న్యూస్:** రైతులు సాగుచేస్తున్న వేరుశెనగ పంటలో అధిక దిగుబడులపై రాగోల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త పి.ఉదయ్‌బాబు అవగాహన కల్పించారు. వేరుశెనగ అధిక దిగుబడుల రావాలంటే సస్యరక్షణ, ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు. బుధవారం మండలంలోని చిట్టివలస, తిలారు గ్రామాల్లోని రైతులకు వేరుశెనగ పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశెనగ పంటకు ఎకరాకు 60 కేజీలు గింజలను విత్తడం ద్వారా ఒక చదరపు మీటరుకు 33 మొక్కలు సాంద్రత ఉండేటట్లు చూసుకోవాడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఏడీఏ కె. జగన్మోహన్‌రావు, మండల వ్యవసాయాశాఖాధికారి ఎస్.గోవిందరావు, వీఏఏ ఎం. మాధవి, రైతులు పాల్గొన్నారు.

## మహిళా బాలికా సంరక్షణకే శక్తి యాప్



**శ్రీకాకుళం మార్చి 4 మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళా వారోత్సవాలు సందర్భంగా ఆమదాలవలస సర్కిల్ శక్తి టీం ఇంచార్జ్ తమ్మినేని అమ్మాజీ ఆధ్వర్యంలో బుధవారం సరుబుజ్జిలి మండలం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శక్తియాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు శక్తి యాప్ ఉపయోగాలను అమ్మాజీ, హెచ్ సి శ్రీనివాస్ లు వివరించారు. మహిళా బాలికా సంరక్షణ ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శక్తి యాప్ అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రతి మహిళా చరవాణిలో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శక్తి యాప్ ఉపయోగించిన ఐదు నిమిషాల వ్యవధిలో పోలీస్ సహాయమందుతుందని, అన్ని రకాల పోలీస్ సేవలకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని టీం ఇన్చార్జ్ అమాజీ వివరించారు. శక్తి యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్లు వివరాలు 112,101,1930,181, పని చేయు విధానాన్ని తెలియజేశారు. ఆన్లైన్ మోసాల పై అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో సంచరించే అపరిచితుల వల్ల ఇటీవల పెరుగుతున్న నేరాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోర్డు పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ లు



**నరసన్నపేట మార్చి 4 మేజర్ న్యూస్** : నరసన్నపేట బోర్డు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి గ్రాండ్ 2 పరీక్షలను, 9వ తరగతి ఫైనల్ పరీక్షలను మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాద దాలినాయుడు బుధవారం పరిశీలించారు. ఫైనల్ పరీక్ష మాదిరిగానే పరీక్షలు నిర్వహించాలని, చూచి రాతలకు ఆస్కారం కల్పించవద్దని, విద్యార్థుల సామర్థ్యం వారికి తెలిసి రానున్న పరీక్షల్లో కాస్త మెరుగుగా ప్రతిభ చూపేందుకు అవకాశముంటుందని ఎంఈఓ లు అన్నారు. అనంతరము బోర్డు ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, జి ఎఫ్ ఎల్ ఎన్ అమలు తీరును పర్యవేక్షించారు. విద్యార్థులందరికీ చదవడం, రాయడం, తోపాటు గణితము ఇంగ్లీషులో ప్రావీణ్యం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. బోర్డు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన పట్ల మండల విద్యాశాఖ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోజు విడిచి రోజు తాగునీరు సరఫరా



**ఆమదాలవలస, మార్చి 4, మేజర్ న్యూస్** :ఆమదాలవలస పట్టణ పరిధిలో గురువారము నుంచి 11వ తేదీ వరకు రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంచినీటి సరఫరా కేంద్రమైన అలమాజిపేట పంప్ హౌస్ వద్ద గల మంచినీటి బావుల్లో పూడికతీత పనులు చేపట్టనున్నట్లు వివరించారు. 11వ తేదీ వరకు రోజు విడిచి రోజు తాగునీటి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. మరమ్మతుల దృశ్య నీటిని పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించి అధికారులకు సహకరించాలని సూచించారు.

## త్వరితగతిన ఇంటి పన్నులు వసూళ్లు చేయాలి



**కోటబొమ్మాళి, మార్చి 4, మేజర్ న్యూస్:**త్వరితగతిన ఇంటి పన్నులువసూళ్లను చేయాలని ఇంటి పన్నులు వసూళ్లను ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహాధికారి డి. సత్యన్నారాయణ అన్నారు. ఆయన బుధవారం సాయంకాలం మేజర్ పంచాయతీ కోటబొమ్మాళి లోని ఇంటి పన్నులు వసూళ్ల తీరును ఆయన పరిశీలించారు. సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించకుండా శత శాతం ఇంటి పన్నులు వసూళ్లను చేరుకోవాలని సూచించారు. ఎటువంటి బకాయిలు ఉండకూడదన్నారు. పలు గృహాల యజమానులకు ఇంటి పన్నులు గురించి అవగాహన కల్పించారు. ఆయన పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. ఫణీంద్ర కుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.